ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Grams "BHOOMI"
Phones: Editorial—72127
Offices: Three Lines—22126

Regd. No. H/SD-6.

ఉదయం

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

113139

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక పేజింటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	4-20	5-00	5-70
మూడు నెలలకు	12-85	15-00	17-10
అర్ధ సంవత్సరానికి	25-70	30-00	34-20
సంవత్సరానికి	51-35	60-00	68-40

వివరాలకు :- సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాబినెట్	249 సెం. మీ. వరకు సెం. మీ.	18 4-40
కంట్రాక్టు	250 సెం. మీ. 12 నెలలకు	3-30
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు		5-50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.		4-40
ప్యానల్స్, క్యాబినెట్		33-00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు		27-50

(సర్చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

నంపుటి : 14 సంచిక 223 • సికిందరాబాద్ 21—5—1974 మంగళవారం • 4 పేజీలు : 14 పైసలు

రైల్వేసిబ్బందిసమ్మె పై పరిష్కారసాధనకు మరోసారి నాయకులయత్నాలు

ప్రధాని ఇందిరాగాంధీకి లేఖ వ్రాస్తున్నట్టు డాంగే ప్రకటన

ఫెర్నాండెజ్ రిట్ పై ప్రాథమిక విచారణ నాల్గవసారి వాయిదా

న్యూఢిల్లీ, మే 20 (పి. టి. ఐ)

రైల్వే ఉద్యోగుల పోరాట సమన్వయ సమితి కన్వీనర్ జార్జి ఫెర్నాండెజ్‌ను అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేయడాన్ని సవాలు చేసూ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పైన ప్రాథమిక విచారణ నేడు నాలుగవసారి వాయిదా పడినది.

దరఖాస్తుదారు న్యాయవాది శ్రీమతి సుశీలా కపూర్ ఫెర్నాండెజ్ కోరికపై కోర్టు జూన్ 5వ తేదీకి కేసు విచారణను వాయిదా వేసినది. తన అరెస్టు కారణాలను చెప్పుతూ ప్రభుత్వం ఇచ్చిన వివరాలకి నిండితుడు తన న్యాయవాదికి సంపూర్ణ జ్ఞానం లేదు కనుక ఈ వాయిదా కోరారు. శ్రీ ఫెర్నాండెజ్ బాంబేలో ఉన్నందున న్యాయవాదితో సంప్రదించుటకు వీలుగా వాయిదా కోరారు. మిసా కింద మే 17వ తేదీ నుండి ఫెర్నాండెజ్ నిరాహార దీక్ష సాగిస్తున్నారు.

సిబ్బంది నాయకుడు సమిత్భివాయం అరెస్టు

మద్రాస్, మే 20 (పి టి ఐ)

రైల్వే సిబ్బంది పోరాట జాతీయ సమన్వయ సమితి దక్షిణ మండలం కన్వీనర్ సి. సమిత్భివాయంను అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేసినట్టు తెలిసినట్టు శ్రీ డాంగే తెలిపారు.

రైల్వే సమ్మె పరిష్కారానికి ప్రధానికి ఎన్నో మార్గాలు సూచించడం జరిగింది. కాని సమ్మె విరమించాలని కోరడం తప్ప అమె తన అభిప్రాయమేమిటో సూచన పాయంగానయినా ఇంతవరకూ సూచించ లేదని శ్రీ డాంగే అన్నారు "ప్రస్తుత పరిస్థితులలో ఇది చాలా కష్టమైన పని. పెగా ప్రభుత్వం వివరిస్తుంది వినడమే ఎటి వాపిలా లభించనిదే ఇది అసలే సాధ్యంకాదు" రేపు తాను ఈ విషయంపై ప్రధానికి లేఖ వ్రాయనున్నట్టు శ్రీ డాంగే తెలియజేశారు.

సమ్మె జేయనున్న రైల్వే ఉద్యోగులపై తీవ్ర నిర్బంధ కాండ ప్రయోగిస్తున్నారని శ్రీయుతులు ఎన్ ఎమ్ జోషీ, సమర్ ముఖర్జీ నేడు ప్రధానికి లేఖలు వ్రాశారు. కార్మిక సంఘాలను కూడా వారు తమ లేఖలో ఉదహరించారు

నిర్బంధ వ్యతిరేక దినం

కేంద్ర కార్మిక సంఘాలు రేపు దేశవ్యాప్తముగా 'నిర్బంధ వ్యతిరేక దినం' జరపనున్నాయని జాతీయ సమన్వయ సమితి ప్రకటించింది.

రైల్వే సిబ్బంది పోరాటాన్ని తీవ్రతరం చేయాలని నేడు ఇక్కడ రెండు గంటల పాటు సమావేశమైన సమన్వయ సమితి నిర్ణయించింది

సమ్మె విరమించినట్టు ఏ సందర్భం పత్రికలవారు 'వాపసు' చేయకపోయినా జాతీయ సమన్వయ సమితి ప్రారంభించిన తీవ్రపోరాటాన్ని మరే సందర్భమూ విరమించబడదని సమితి ప్రకటించింది.

దిల్లీనుండి స్థానాలలోని కొన్ని సంఘాలనాయకులెవరో చేసిన సమ్మె విరమణ ప్రకటనలను సిబ్బందిని పెడత్రోవ పెట్టే నిమిత్తం రైల్వేబోర్డు సంపుతున్నదని సమితి పేర్కొన్నది.

తూర్పు, పశ్చిమ రాష్ట్రాలలో రైల్వే ఉద్యోగులకోసం గాలింపు చర్యలు జరుపుతున్నారని రైల్వే శాఖలలో భీతావహ వాతావరణ సృష్టిస్తున్నారని, ప్రభుత్వం అనుసరిస్తున్న ఆ నిర్బంధకాండను తిప్పికొట్టడానికి పోరాటాన్ని తీవ్రతరం చేయడమే మార్గమని కార్యాచరణ సమితి ప్రకటించింది.

ప్రభుత్వానికి, జాతీయ సమన్వయ సమితికి మధ్య పరిష్కారం తుదిదశవరకూ సమ్మె కొనసాగుతుందని స్పష్టంచేశారు.

అధికారప్రతినిధి ప్రకటన

పెద్దు ఎక్స్ ప్రెస్, పాసింజరు రైళ్లను నేడు తిరిగి నడపడం ప్రారంభించాలని వివిధ రైల్వేలలో పోలీసుల బారసంఖ్య నేడు మరింత పెరిగిందనీ రైల్వే అధికారులు ప్రకటించారు.

కాన్పూర్ ఎక్స్ ప్రెస్, హౌరా-ఢిల్లీ ఎక్స్ ప్రెస్, సిలా-జమ్ము ఎక్స్ ప్రెస్, మద్రాస్ బాంబాయిగర్ ఎక్స్ ప్రెస్ మొదలైనరైళ్లను నేడు పునరుద్ధరించినట్టు ఆయన తెలిపారు.

బొంబాయిలో రైళ్ళు ఇంకా సరిగా నడవని స్థితి

పశ్చిమ, మధ్య రైల్వేలలోని సబర్బన్ సర్వీసులకు చెందిన సుమారు 60 శాతం మంది పనికిపోవడం లేదు. వారిలో అధిక భాగం నేడు తిరిగి అయితే సబర్బన్ రైళ్లను మరింత అధిక సంఖ్యలో నడిపేస్థితిలో లేమని బొంబాయిలో

(మిగతా 2వ పేజీలో)

దక్షిణమధ్య రైల్వేలో అధికభాగం ట్రెయిను సర్వీసుల పునరుద్ధరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మే 29

దక్షిణమధ్య రైల్వేలో ట్రెయిను సర్వీసుల నిర్వహణ, రైల్వే సిబ్బంది దృష్టికి పోటుపడడం సామూహికంగా అభివృద్ధి అయినదని, గూడ్స్‌షెడ్డు రాకపోకలను కనుబరించినంత వరకు సాధారణ పరిస్థితి కొనసాగుతున్నదని అధికార ప్రతినిధి నేడు తెలియజేశారు.

ప్రయాణీకుల రైళ్ళ రాకపోకలను మూతపడి యథాస్థితికి తీసుకొని రావలసి ఉన్నదని, వస్తుతం రెండువందల ప్యాసెంజరు ట్రెయిన్లు నడుస్తున్నాయని మొత్తం 800 ప్యాసెంజరు ట్రెయిన్లను నడుపవలసి ఉన్నదని ఆ ప్రతినిధి పేర్కొన్నారు. త్వరలోపే సబర్బన్ ఎక్స్ ప్రెస్‌ను పునరుద్ధరిస్తారని ఇక మిగిలినదల్లా దగ్గర స్థలాలకు వెళ్ళే ట్రెయిన్లను పునరుద్ధరించడమేనని ఆయన వివరించారు

గుంతకల్ డివిజన్‌లో పనికి హాజరు కాని సిబ్బంది సంఖ్య 14.5 శాతానికి తగ్గినది. దృష్టికి హాజరుకాని సిబ్బంది వాల్తేరులో 14 శాతం, సికిందరాబాద్ డివిజన్‌లో పది శాతం ఉన్నది.

గత శుక్రవారం నుండి బొంబాయికి రైళ్ళు సరిగా నడుస్తున్నాయి.

రైల్వే సిబ్బంది సమ్మె సందర్భంగా ఇంతవరకు 9268 మందిని నిర్బంధించారు

ఇంతకు క్రింద తెలిపినట్టు హైదరాబాద్ మద్రాస్ ఎక్స్ ప్రెస్ ట్రెయిన్‌ను నేడు పునఃప్రారంభించారు. అంటనగరాలలో సబర్బన్ రైళ్ళు యథాప్రకారం నడుస్తున్నాయి.

నిన్న ఈ మధ్యలో 376 గూడ్సు ఇంజన్లు నడిచాయి. దక్షిణ రైల్వేలో గూడూరు వద్ద 1001 బ్యాగేజ్‌లను మార్చుకున్నారు వాల్తేరులో ఆగ్నేయ రైల్వేలో 1167 బ్యాగేజ్‌లను మార్చుకున్నారు. విజయవాడలో ఒక మామిడిపండ్ల స్పెషల్ బ్యాగేజ్ అక్కడ నింపుకున్నారు.

ఖుల్లో ప్రకటనపై పరిశీలన

న్యూఢిల్లీ, మే 20 (పి టి ఐ)

బాంగ్లాదేశ్ అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రెహ్మాన్ తొలి పాటవపరీక్షపై పాక్ ప్రధాని భుట్టో నిన్న చేసిన వ్యాఖ్యలలోని అంతర్యాన్ని గురించి విదేశీవ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిశీలన జరుపుతున్నది

విదేశాంగ మంత్రి స్వరణ్ సింగ్ శ్రీనగర్‌లో ఉన్నందున భుట్టో ప్రకటనపై అధికారికంగా ఎటి వ్యాఖ్య లభించలేదు.

దేశ సమైక్యతకు, సౌభ్రాతృత్వాలకు పునరుద్ధరణపై ఉభయ దేశాల మధ్య జరగవలసిన చర్చలకు భుట్టో పనుకు వెనుకటి వలె తరంగంగగ పోవచ్చని భావిస్తున్నారు.

జూన్ రెండవ వారంలో అధికారుల స్థాయిలో చర్చలు జరగాలనే మన ప్రభుత్వ సూచనకు పాకిస్తాన్ నుండి ఇంకా ఎట్టి సమాధానం అందలేదని తెలుస్తున్నది

రాజ్యాంగ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర

న్యూఢిల్లీ, మే 20 (పి టి ఐ)

పార్లమెంటు ఇటీవల ఆమోదించిన రాజ్యాంగ 38వ సవరణ బిల్లుకు నేడు రాష్ట్రపతి ఆమోద ముద్ర లభించింది.

నిర్బంధ పద్ధతులద్వారా కాపాడబడ్డ చేత రాజీనామాలు చేయించే పద్ధతిని నిరోధించడానికి ఆ బిల్లు ప్రవేశపెట్టారు.

చైనా మలేసియామధ్య దౌత్య సంబంధాలు

కౌలాలంపూర్ మే 20 (పి టి ఐ)

మలేసియా చైనా ప్రధానిపిక్ మధ్య దౌత్యసంబంధాలు నెలకొల్పుతున్నట్టు ప్రకటించారు.

ఇదుకు సంబంధించిన లాంఛనాలు పూర్తిచేసుకోడానికి మలేసియా ప్రధాని తున్‌రజాక్ యీ నెల 28 నుండి పదిన్నర నెలలపాటు పెకింగ్‌లో పర్యటిస్తారు

ఆసియాఫ్రికా దేశాల సంఘీభావం పెంపుడానికి దోహదం

సెనెగల్ అధ్యక్షుడు, ప్రధాని ఇందిర మధ్య రెండురోజుల చర్చలపై అధికారుల ఆశాభావం

శ్రీనగర్, మే 20 (పి టి ఐ)

సెనెగల్ అధ్యక్షుడు లియోపోల్డ్ సెంఘార్ భారతదేశ సందర్శన, అయన ఇంత వరకూ జరిపిన చర్చల ఫలితం ఆసియా ఫ్రికా దేశాలమధ్య సంఘీభావాన్ని దృఢతరం చేసి కృషి మరో ముందడుగు వేసినట్టు అధికార వర్గాలవారు నేడు అభివర్ణించారు.

లియోపోల్డ్ సెంఘార్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రెండురోజులపాటు ఇక్కడ చర్చలు జరిపి, ఢిల్లీకి తిరిగివెళ్ళడానికి ముందు అధికార వర్గాలవారు పైవిధంగా ఆశాభావం వెలిబుచ్చారు.

సెనెగల్ అధ్యక్షుడు భారతదేశంలో పర్యటించే తొమ్మిది రోజులపాటు వివిధ స్థానాలలో చర్చలు కొనసాగుతుంటాయనీ, ఈ చర్చల వల్ల భారత-సెనెగల్ మధ్య ఇతోధిక అవగాహనకు అవకాశాలు ఏర్పడతాయని అధికారులు చెప్పారు.

ఇరువురు విదేశాంగ మంత్రులతో సహా ఇరుదేశాల ప్రతినిధి వర్గాలు ఆ వేళలోని పోర్టుగీస్ వలసల భవిష్యత్తుపై తమతమ వైఖరులను పరస్పరం తెలియ జేసుకున్నారు. ఆ సమస్యపై భారత దేశం తన వైఖరిని సుస్పష్టంగా ప్రకటించి, ఆ విషయాన్ని పోర్చుగీస్ వలసలవిమోచనం కనుచూపు మేరలో ఉన్నదనే దృఢ విశ్వాసం వెలిబుచ్చినది.

ప్రతినిధి వరకు సభ్యులు అంతర్జాతీయ పరిస్థితిని సమీక్షించారు భారత దేశంతోసహా పొరుగు దేశాలతో శాంతి సామరస్యాలు కొనసాగించడం గురించి క్లుప్తంగా చర్చించారు భారత-చైనాల మధ్య సంబంధాలను మెరుగుపరచడానికి మూడవ పక్షంలో జోక్యం లేకుండా ప్రతిపాదనలవిలేవని స్పష్టమైనది

ఢిల్లీకి తిరిగి రాక

సెనెగల్ అధ్యక్షుడు, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇరుదేశాల ప్రతినిధి వర్గాలతో సహా శ్రీనగర్‌నుండి నేడుసాయంత్రం ఢిల్లీకి తిరిగి రాలేదు.

ఫ్రాన్స్ అధ్యక్షుడిగా గిస్కార్డ్ ఎన్నిక

పారిస్, మే 20 (యు. పి. ఐ)

ఫ్రాన్స్ అధ్యక్షుడిగా వాలెరిగిస్కార్డ్ డి ఎస్టేగ్ ఆదివారంనాడు ఎన్నికైనారు సోషలిస్టు అభ్యర్థిని అతిస్వల్ప మెజారిటీతో ఆయన నోడించారు.

సోషలిస్టు అభ్యర్థి మిటెరాండ్‌కు 49 పాయింట్ 3 శాతం వోట్లుకాగా గిస్కార్డ్‌కు 50 పాయింట్ 7 శాతం వోటు వచ్చాయి గిస్కార్డ్ దక్షిణ పక్షానికి చెందిన వారు

1960లో అమెరికా అధ్యక్ష ఎన్నికలలో కెన్నెడీ విజయానికి 118660 వోట్ల తేడాతో నోడించిన తరువాత, పశ్చిమ ప్రజాస్వామిక రాజ్యాలలో ఇంతతక్కువ మెజారిటి అధ్యక్ష పదవికి ఎన్నికకావడం ఇదే.

'రాష్ట్ర బడ్జెట్‌లలో తరుగు భర్తీకి ప్రత్యేక సహాయం ప్రసక్తిలేదు

అదనపు వనరుల సమీకరణకు పూనుకోవడమే మార్గమని కేంద్రం స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 20 (పి టి ఐ)

బడ్జెట్ తరుగుదల భర్తీచేయడానికి ప్రత్యేక సహాయం లభించవలసి స్థితిలో కేంద్రం లేదని రాష్ట్రాలకు స్పష్టంగా తెలిపారు

వివిధ రాష్ట్రాలు ప్రతిపాదించిన వరకూన సంవత్సర బడ్జెట్‌లలోని లోటును చూపి కేంద్రం తగిన అసంతృప్తి వ్యక్తం చేసినది

పరిమాణ సంవత్సరంలోనే అదనపు వనరుల సమీకరణకు తీవ్రంగా కృషిచేయవలసిందిని, బడ్జెట్‌లలో తరువవూడు కొనసాగిక చర్యలు గైకొనవలసి దనిసూచిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి చవాన్ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు దానిపై లేఖలు వ్రాశారు

ప్రస్తుత ఉద్యోగులను పరిస్థితులు ప్రస్తుత అత్యవసరిలోనివి. అంత పొదావ్యతిలేని కార్యక్రమాలపై వ్యయాన్ని తగ్గించి వేయవలసి దనకూడా చవాన్ కోరారు

పథకాలకు కార్యక్రమాలకు నిధులను సమకూర్చుకోవడం కోసం అదనపు వనరులను సమకూర్చుకోవలసిందని ముఖ్యంగా వ్యవసాయరంగంపై పన్నులద్వారా ఆదాయాలను సమీకరించుకోవలసిందని ఆయన సూచించారు

1974-75వ ఆర్థిక సంవత్సర ఆరంభంలో మొత్తం అన్ని రాష్ట్రాల బడ్జెట్‌లలోనూ 267 కోట్ల 15 లక్షల మేర లోటు కనిపించిందని, సంవత్సరం అంతరుతులోటు చాలా ఎక్కువవుతున్నదని. అదనపు వనరులు సేకరించకుండా యత్నాలకూడాలేవని రాష్ట్రాలు బడ్జెటింగ్ వేళలలో తెలిపాయి.

ఆరు మాసాల్లోగా భూసంస్కరణల అమలు

మంత్రి రాజారామ్ ప్రకటన

నిజామాబాద్ మే 20

ఆరు మాసాలలోగా భూసంస్కరణలను అమలుపరచి, మిగులభూములను భూములు లేని పేదలకు పంచిపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వము కృతనిశ్చయంతో ఉందని విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ జి. రాజారామ్ అన్నారు

నిజామాబాద్ రక్షణక సేవా సహకార సంస్థ ఇటీవల ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించిన ఆయన పైవిధంగా అన్నారు.

జానపద సత్యుడు శాకర శంకరరావు మాట్లాడుతూ జనహిత పథకాలకు ఆర్థిక సంస్థలో ఇళ్ళ స్థలాలను సమకూర్చాలని అన్నారు.

మాజీ శాసన సభ్యుడు శ్రీ కె. వి గంగాధర్ తమ ఉపన్యాసంలో రుణములకు ఎక్కువ సౌకర్యాలను కల్పించవలసిన అవసరాన్ని ఉద్ఘాటించారు

శ్రీ జి పట్టాభిరామయ్య మాట్లాడుతూ 240 మంది సభ్యులతో 7 వేల మూల ధనముతో తుంగభద్ర జనసేవా సహకార సంస్థను ప్రారంభించినట్టు చెప్పారు.

తరువాత మంత్రి 36 మంది సహకార సంస్థ సభ్యులకు ఒక చెయ్యి 300 రూపాయల విలువగల ఇస్త్రీ పెట్టెలను పంచి పెట్టారు.

ప్రభుత్వ దమననీతి పట్ల నిరసనగా 24 నుండి ధర్నా కార్యక్రమం

సోషలిస్టుపార్టీ పిలుపు

న్యూఢిల్లీ, మే 20 (పి.టి.ఐ)

రైల్వే సిబ్బందిలో చర్చలకు ప్రభుత్వ వైముఖ్యంపట్ల ప్రభుత్వంసాగిస్తున్న దమన నీతిపట్ల నిరసన తెలియజేయడానికి ఈనెల 24వ తేదీనుండి మూడు రోజులపాటు జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ఎదుట "ధర్నాలు మెరాప్‌లు" జరపాలని సోషలిస్టుపార్టీ తన శాఖలను ఆదేశించింది.

నిర్బంధ వ్యతిరేక దినం జరపాలని రక్షణ శాఖ సిబ్బందికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 20 (పి టి ఐ)

సమ్మె చేస్తున్న రైల్వే సిబ్బందికి మద్దతుగా సామూహిక వదర్శనలలో పాల్గొనడము ద్వారా రేపు 'నిర్బంధ వ్యతిరేకదినం' జరపాలని రక్షణశాఖ సిబ్బందికి విజ్ఞప్తి చేసినట్టు సంఘ నాయకులు శ్రీయుతులు ఎస్.ఎమ్ జోషి, ఎస్ ఎమ్ జోషి ప్రభృతులు చెప్పారు.

అరసయిన లేక ఉద్యోగాలు కోల్పోయిన రైల్వే ఉద్యోగుల కుటుంబాలను ఆదుకొనే నిమిత్తం ఒకరోజు వేతనం విరాళంగా ఇవ్వాలనికూడా రక్షణ శాఖ సిబ్బందికి విజ్ఞప్తి చేసామని వారు చెప్పారు.

రైల్వే సిబ్బంది సహాయానికై కొచ్చిన్‌లో కేంద్రం

కొచ్చిన్, మే 20 (పి టి ఐ)

సమ్మె చేస్తున్న రైల్వేకార్మికులకోసం ఇక్కడ ఏర్పాటుచేసిన సహాయక కేంద్రానికి మార్క్సిస్టు నాయకుడు శ్రీ ఎ కె గోపాలన్ నిన్న ప్రారంభోత్సవం చేసారు

కేరళలోని ఐదు కేంద్ర కార్మిక, సిబ్బంది సంఘాలు సంయుక్తంగా నిర్వహించే తొమ్మిదిసహాయక కేంద్రాలలో ఇది మొదటిది

వివిధ కార్మికసంఘాల నాయకులనిన్న ఇక్కడ సమావేశమై గైకొన్న నిర్ణయం మేరకు ఈ కేంద్రాన్ని ఏర్పాటుచేసారు ఈ కేంద్రాలలో రైల్వే కార్మికులకు నిత్యావసర అవసరసరుకులను పంపిణీచేస్తారని హెడ్ ఎం ఎస్ నాయకుడు శ్రీ తంపన్ థామస్ చెప్పారు.

ట్రిప్పిడ్రం, క్విలన్, కొట్టాయం, తిరూర్, షొర్నూర్, కాలికట్, కన్నూర్‌లలో త్వరలోనే మిగతా కేంద్రాలను ప్రారంభిస్తారు.

ఎ ఐ టి యు సి; యు. టి యు. సి; సి. ఐ టి యు; హెచ్ ఎం ఎస్. మరికొన్ని కార్మికసంఘాల ప్రతినిధులు, నాయకులు, నిన్నటి సమావేశానికి హాజరయారు.

రైలుమార్గాలపై రైలు సేవలనుండు 'ధర్నా'లు జరపాలనికూడా సమావేశంలో నిర్ణయంగైకొన్నారు

విదేశీ యాత్రకు వెళ్లిన పి. వి. నరసింహారావు నేడు నగరానికి రాక

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మే 20

అమెరికాలోను, ఆరు యూరోపియన్ దేశాలలోను నెలరోజులపాటు పర్యటనను ముగించుకొని ఢిల్లీ చేరుకున్న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు రేపు సాయంత్రం రాష్ట్రరాజధానికి తిరిగి వస్తారు.

యూరోపులోని వివిధ విశ్వ విద్యాలయాలు, అమెరికాలోని ఫోర్డ్ ఫౌండేషన్ ఆహ్వానంపై ఆయన, ఈ పర్యటన జరిపారు. పెక్కు విశ్వవిద్యాలయాలలో ఆయన ఉపన్యాసాలు ఇచ్చారు.

ఈ నెల 10న ఢిల్లీ చేరుకున్న శ్రీ నరసింహారావు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, రాష్ట్రపతి శ్రీ వి. వి గిరి, కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ తదితర కేంద్ర నాయకులతో దర్శనం జరిపారు.

అణుశక్తి సాధనం పరీక్షపై విదేశీ పత్రికల విభిన్న వ్యాఖ్యలు

న్యూఢిల్లీ మే 20 (పి టి ఐ)

భారతీయ అణుశక్తి సాధన పరీక్షను పసిఫికంలోని కొన్ని పనుల ప్రతికలు సమర్థించగా మరికొన్ని పత్రికలు విమర్శించడం దేశ ఆర్థిక రంగంలో వైపరీత్యాలను ఎత్తి చూపాయి

పసిఫికంలో అణుశక్తిగల అగ్ర రాజ్యాల కోరలో భారతదేశం చేరడాన్ని లెనిన్ దినపత్రిక "అరగాన్" నిరసించింది. "ఈ పరీక్షల పాకిస్తానుకు ముప్పు ఏర్పడినట్లు సామ్యవాద దేశాలు చేసున్న ఆరోపణలను" ఈ పత్రిక ఖండించింది.

"భారత ఉపఖండం సమగ్రమైన ఏకఖండమని సామ్యవాదుల పెద్దతూస్వాములు, పెంపుడుబిడారు తుమ్మెక్కియి ఈ ఉపఖండాన్ని ముక్కలు ముక్కలుగా చేశారని మా అభిప్రాయం ఎదిసేయబడ్డా, అణుశక్తిని శాంతియుతంగా స్వప్రయోజనాలకేవినియోగిస్తామని అణ్వస్త్రాలు తయారు చేయలేమని భారత దేశం స్పష్టంగా ప్రకటించింది "

"భారత దేశం ఆధ్యాత్మిక చింతనగల దేశం అందుకనే భారతదేశం ఈ అణుశక్తిని తన ఉపఖండంలోని అందరు మానవుల సంక్షేమానికి వినియోగిస్తుందని ఆశిస్తున్నాము" అని ఈ పత్రిక వాసింది

భారత దేశం అణుశక్తి సాధన పరీక్ష ద్వారా విజ్ఞానిక రంగంలో సాధించిన అభివృద్ధిని దేశంలో ఆహారరంగంలో వైపరీత్యాలతోనూ ఆకాశాన పెరుగుదల సమస్యలతోనూ పోల్చి తులిగా చేసి ప్రోసి ప్రభుత్వం న్యూయార్క్ టైమ్స్ పత్రిక ఈ ప్రయోగాన్ని అభినందించింది.

న్యూయార్క్ టైమ్స్ సంపాదకీయ వ్యాసంలో అణుశక్తి రంగంలో భారత దేశం సాధించిన విజయాన్ని విమర్శించుతూ అయుధ బలాన్ని పెంపొందించుకొనడానికి సంపదలను ఈ విధంగా దుర్వినియోగం చేయడంవల్ల 60 కోట్ల భారతీయులు ఇంకా దారిద్ర్యంతో కృంగి పోగలరని అభిప్రాయ పడినది.

అణ్వాయుధ సంపత్తికల అగ్రరాజ్యాల భారతదేశం రూపొందడం పై ఈ సంపాదకీయ విమర్శ తీవ్రంగా ఉన్నది. భారత విజ్ఞానిక సాంకేతిక అభివృద్ధి మౌలికమైన అ దేశపు ఆహార ఇంధన సమస్యలను పరిష్కరించలేక పోయినందున ఈ సంవత్సరంలోనే తిన పాతిక పట్టుకొని బయట దేశాలనుండి రాగలదని ఈ పత్రిక వాసింది.

విక్కులోఉన్న భారత ప్రభుత్వం దాని పరిష్కరించలేక వివలమైన సమస్యలపైనుండి ప్రజల దృష్టిని మళ్ళించి రాజకీయంగా బలాన్ని పెంపొందించుకొనే ప్రయత్నం అందరు పత్రికలు దాదాపు ఈ పరీక్షజరిపిందని 'లండన్ టైమ్స్' పత్రిక వ్యాఖ్యానించింది.

ఈ పరీక్ష శాంతియుత ప్రయోజనాల సాధన కోసం చేసినదేనని చెప్పి పోయిలో ఈ పత్రిక ఈ ప్రయోగం పట్ల హర్షం వ్యక్తం చేసింది.

1963లో జెనీవాలోతో హైదరాబాదు ఒప్పందం కుదరడం ఇంకా స్మృతి పథంలో మెదలుతూ ఉండడమేగాక నేడు బృహత్తర సైనిక ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న భారత దేశానికి నేడు తలెత్తకొని విడాడుగానిలిచి గర్వంగా ముందుకు సాగడం అవసరమవదని సింగపూర్‌కు చెందిన ఆంగ్ల దినపత్రిక "స్ట్రెయిట్ టైమ్స్" వ్యాఖ్యానించింది.

విప్లవ రచయితలు నలుగురిపై కుట్ర కేసు

హైదరాబాద్, మే 20 (పి.టి.ఐ)

హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ రికార్డర్ కేసుతున్న కుట్ర కేసు సంబంధంగా నలుగురు విప్లవ రచయితలతో సహా ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసి నేడు మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు మేజిస్ట్రేట్ వారిని జుడిషియల్ కస్టడీకి రిమాండ్ చేసారు,

హింసాయుత పద్ధతుల ద్వారా ప్రభుత్వాన్ని కూలదోయాలని కుట్ర పన్నినట్లు యీ ఏడుగురిపై నేరం ఆరోపించబడినది. ప్రజలలో ప్రభుత్వంపై అసంతృప్తి రేకెత్తిస్తున్నారని, ప్రజలను తిరుగుబాటు చేయవలసినదిగా రెచ్చగొడుతున్నారని విప్లవరచయితలపై ఆరోపణ చేసారు.

విప్లవ రచయితల సంఘం సభ్యులు శ్రీయుతులు వరవరరావు, ఎం. టి. ఖాన్, టి మధుసూదనరావు, దేవులపల్లి రామానుజయ్య కేసు సందర్భంగా అరెస్టు చేసారు

సాంస్కృతిక వినిమయ ఏర్పాట్లుపత్రాలపై భారత, చెక్‌ల సంతకాలు

న్యూఢిల్లీ, మే 20 (పి టి ఐ)

సాంస్కృతిక వినిమయ కార్యక్రమానికి సంబంధించిన అధికార పత్రాలపై భారత, చెకోస్లోవేకియాలు నేడు ఇక్కడ సంతకాలు చేసాయి. 1974-76 సంవత్సరాల మధ్య కాలానికి ఆ ఏర్పాట్లు వర్తిస్తాయి.

కొత్త ప్రాజెక్టులు చేపట్టరాదని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

నిర్మాణంలో ఉన్న పథకాలు ముందు పూర్తి చేయదలచినట్టు ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రభూమి విలేకరి)
మహబూబ్‌నగర్, మే 20

మహబూబ్‌నగర్ నుండి వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నాగర్‌కర్నూలు బహిరంగ సభలో చెప్పారు.

వస్తుతం చేపట్టిన ప్రాజెక్టులు పూర్తి అయ్యే వరకు కొత్త ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టరాదని ప్రభుత్వం నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. శ్రీశైలం ప్రాజెక్టుపై ప్రభుత్వం యీ సంవత్సరం 11 కోట్ల రూపాయలు వెచ్చే సంవత్సరం 16 కోట్ల రూపాయలు ఖర్చు చేయగలదని చెప్పారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో పారిశ్రామికంగా వెనుకబడిన తాలూకాలలో కొత్త పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని కూడా చెప్పారు.

పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదించబడగానే భూకమతాల పరిమితుల చట్టాన్ని ప్రభుత్వం అమలు చేయగలదని, అంతకు ముందే ప్రభుత్వ భూములు పంపిణీ పూర్తి కాగలదని ముఖ్యమంత్రి అన్నారు.

కాలాగ్రామ్ ప్రాజెక్టు కేంద్రప్రభుత్వానికి కేంద్ర సహాయానికి యత్నిస్తున్నట్టు కూడా ఆయన చెప్పారు.

రాష్ట్రంలో రెండు ఆందోళనల వలన తగ్గి అభివృద్ధి కుంటుపడినదని, విద్యార్థుల భవితవ్యం శోచనీయమైనదని ముఖ్యమంత్రి విచారం ప్రకటించారు.

ఇరవులలో పోలీసుల ఎక్కువ జీతాలు వస్తున్నా రైల్వే సిబ్బంది, బ్యాంక్ ఇన్సూరెన్స్ కేంద్ర ప్రభుత్వ శాఖల సిబ్బంది సమ్మెలు చేయడం విచారకరమని ముఖ్యమంత్రి అన్నారు.

అంతకు ముందు శ్రీ వెంగళరావు నాగర్‌కర్నూలులో ప్రసూతి కేంద్రానికి శంకుస్థాపన చేసారు.

శ్రీ కె. కే. రెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించగా శ్రీ వి. ఎన్. గాడ్గిల్ స్వాగత సమర్పణ చేసారు.

జ్ఞానపీఠ సంగం

మంగళవారం, మే 21

స్వస్తిశ్రీ శాంతిధాతృ సంవత్సర వైశాఖ మాసాత్మకరాశి గం. 2.04 నిం॥ వరకు తదుపరి జ్యేష్ఠ శుక్ల పాడ్యమి తరువాత ఉదయం గం. 8.48 నిం॥ వరకు తత్పశ్చాత్ కృష్ణ పక్ష పర్యంతం రాత్రి గం. 9.00 నిం॥ వుండి గం. 9.30 నిం॥ వరకు ఉన్నంత యమ సద్వాసారణముగా శుభప్రదము.

ఉదయము శ్రీరంగ మంగళ విష్ణుయుములకు. గృహప్రవేశ యందు మాత్రమే ప్రాయశ్చిత్తములకు శుభప్రదము కాదు.

మధ్యాహ్న పాయంసమయములు వ్యాపారపు ఒప్పందములకు ఉపయోగ పడతాయి శుభప్రదము కాదు.

వ్యాపార రంగము నందు ఇంగారములు యశాపకీర్తిగా నుండుట. మూలధనము, మూలధనము, ప్రతి, ఆనవాళ్ల స్థాయిలు క్షీణత తగ్గును.

ఆంధ్ర భూమి

మంగళవారం, 21 మే 1974

వశీకృత సూక్ష్మ శక్తి

దేశం సకల విధాలా కొడిగట్టి పోతున్న తరుణంలో, సర్వత్రా నిరాశా నిస్పృహలు అలముకొన్న సమయంలో, క్రిందటి శనివారం మన అణుశక్తి శాస్త్రజ్ఞులు, "విలువరా నీశాంతి నిండు గర్వమ్ము" అనే తీరులో అపూర్వమయిన విజయాన్ని సాధించి దేశ జనావళి హృదయాల్ని పులకాంచితం చేశారు. పరమాణు శక్తిని శాంతియుతమైన నిర్మాణాత్మక కార్యక్రమాలకు ఉపయోగించే అణు సాధనాన్ని నిర్మించి, దాని పాటవాన్ని విజయవంతంగా పరీక్షించారు. మన ప్రయోగం జయప్రదంగా ముగిసింది; దేశం వాళ్లకెంతో రుణపడి ఉంది; కాదనడానికి వీలులేదు. మన అణుశాస్త్రజ్ఞుల శక్తి సామర్థ్యాలలో ప్రపంచంలో పాటి శాస్త్రజ్ఞులకు ఎంత మాత్రమూ తీసిపోరని పూర్తిగా రుజువు చేశారు. శనివారం జరిపిన ప్రయోగంతో మన అణుశక్తి సముపార్జనా కార్యక్రమం ప్రశస్తోన్నతం ముందుకు పోగింది. మన సంతోషాన్ని ద్విగుణీకృతంచేసే అంశం ఇంకొకటుంది. సాధనాన్ని పూర్తిగా మనశాస్త్రజ్ఞులే నిర్మించారు. యంత్ర పరికరాలూ, వస్తు సామగ్రి నూటికి నూరు పాళ్లూ ఇక్కడివే. పరసహాయం ఎంతమాత్రమూ లేదు. స్వావలంబన కోర్కెకు ఇది మన మైన సాఫల్యం. ప్రతి చిన్న వస్తు నిర్మాణానికి విదేశ సాంకేతిక సహాయ సహకారాలను తెచ్చుకుంటున్న నేటి దుర్దశలో స్వయంశక్తితో మనకర విజయాన్ని సాధించిన మన అణుశాస్త్రజ్ఞులు దేశానికే మార్గదర్శకులయినారు.

శనివారంనాడు రాజస్థాన్ ఎడారి శూగర్భంలో ప్రేల్చివేసి యుద్ధంలో పనికొచ్చే మారణాయుధంకాదు, ఐతే అవసరమైనా నాడు మన శాస్త్రజ్ఞులు అణుబాంబులను సైతం తయారుచేయగలరు. అణ్వస్త్రాలను తయారు చేసే ఉద్దేశం మన ప్రభుత్వానికి ఎన్నడూలేదు. ఐనప్పటికీ మన రక్షణ పాటవానికి కొత్త శక్తి అవసరమయితే దేశరూపుతుందని రుజువయింది. అంతర్జాతీయ ఒడంబడికల ప్రకారం మన ప్రభుత్వం శాంతియుతమయిన అణుశక్తి వినియోగానికే కట్టుబడివుంది. మన అణు శాస్త్రజ్ఞులు ఆ మార్గంలోనే కృషి చేశారు. 1981లో జవహర్ లాల్ ఎంతో దూరదృష్టితో ఊహించి, దేశంలో అణుశక్తి అభివృద్ధిచేసుకోవడం భవిష్యత్తుకు ఎంతో మంచిదని దేశానికి ప్రబోధించారు. మారణకాండకు అణుశక్తిని వినియోగించడం భారతదేశం అభిమతంకాదని ఆయన స్పష్టం చేశారు; అలా ఎవరు వినియోగించినా భారత దేశం వ్యతిరేకిస్తుందన్నారు. శాంతి ప్రయోజనాలకు మాత్రం అణుశక్తి చాలా అవసరం, లేకపోతే దేశం ముందడుగువేయలేదని నెహ్రూ ఉద్బోధించారు. ఆనాటి నెహ్రూ కలలో కొంత భాగం మొన్న శనివారంనాడు ఫలించింది ఐతే మొన్నటిది కేవలం ప్రయోగం మాత్రమే. సత్ఫలితాలు అందడానికి ఇంకా చాలా కృషి జరుగాలి.

యదార్థం ఇలావుండే కొన్ని రాష్ట్రాలు ఎందుకోగాని మనచర్య పట్ల తీవ్రమయిన ఆక్షేపణ తెలిపాయి. తక్కినవటుంచి జపాన్ ఆక్షేపణ మహా విడ్డూరమైనది. భారతదేశం అణుపరీక్ష జరిపినందుకు జపాన్ ప్రభుత్వం తన విచారాన్ని ప్రకటించింది. అణు ప్రయోగాలు ఏదేశం చేసినా జపాన్ వ్యతిరేకిస్తుందట భూమిపైనా, ఆకాశంలోనూ పరీక్షలు జరుపరాదని ఒప్పందం ఉంది. అంతేకాని భూగర్భ పరీక్షలపీద నిషేధంలేదు ఆ సంగతి తెలిసి కూడా జపాన్ మనల్ని ఆక్షేపిస్తున్నది; పైగా ఇందులోకి రాజకీయాలు మోసుకొచ్చి, ఈ ప్రయోగం భారత ఉపఖండంలోని రాజకీయపరిస్థితికి భంగం కలగదనే ఆశాభావాన్ని వ్యక్తీకరించింది. మొన్నటి పరీక్షకు రాజకీయాలతో నిమిత్తం లేదు. అది కేవలం సాంకేతిక, వైజ్ఞానిక వ్యవహారం లేనిపోనిభయాలతో జపాన్ బాధపడటం అనవసరం. అమెరికా ఆక్షేపణ తెలుపడంలో ఆశ్చర్యంలేదు. అమెరికన్ పెద్దన్నయ్యకు మనమీద వల్లమాలిన ప్రేమ. సర్వదా అతగాడి అదుపాజ్ఞలలోఉండాలిగాని మనం స్వశక్తిమీద ఆధారపడి ప్రగతి సాధించరాదు. కనీసం శాంతియుత ప్రయోజనాలకైనా అణుశక్తిని మనం వినియోగించుకొనకూడదు; అతడికి కోపం వస్తుంది. ఇక పాకిస్తాన్ ప్రధాని భుట్టోగారి సంగతి సరేసరి. మొన్న పత్రికా విలేకరులగోష్ఠిలో మాట్లాడుతూ, ఇండియా అణుపరీక్షజరిపినంత మాత్రాన పాకిస్తాన్ భయపడదన్నారు; ఆందోళన అంతకంటే పడదట. మన శాస్త్రజ్ఞులు అణు సాధన పాటవాన్ని పరీక్షించిందీ పాకిస్తాన్‌ను భయపెట్టడానికి కాదు. ఎవరైనా అనవసరంగా భయపడితే అందుకు మనశాస్త్రజ్ఞులు బాధ్యులుకారు, ఒక సత్సంకల్పంతో, శాంతియుత ప్రయోజనాల సాధనార్థం మన శాస్త్రజ్ఞులు కృషిచేస్తున్నారు. భారత ఉపఖండంమీద ఇండియా పెత్తనాన్ని పాకిస్తాన్ సహించబోదని భుట్టోగారు అన్నారు ఉపఖండంమీద పెత్తనాన్ని దిలాయించాలనే సంకల్పం మన ప్రభుత్వానికి లేదు ఐతే, పొగోశక యదార్థాన్ని తారుమారు చేయడం భుట్టోగారికి అసాధ్యం, అది ఆయనకు తరంకానిపని; ఉక్రోషం అనవసరం.

అమెరికాలోని న్యూయార్క్ టైమ్స్ పత్రిక మన అణుపాటవ పరీక్ష సంగతి వినగానే ఒక సంపాదకీయంవ్రాసి బోలెడంత అక్కసు వెళ్లబోసుకుంది. ఆహారలంగంలోను, జనాభా నియంత్రణ విషయంలోను పూర్తిగా విఫలమైన భారతదేశం కేవలం దర్ప ప్రదర్శనకోసం అణుపాటవ పరీక్ష జరిపిందని ఆ పత్రిక వ్యాఖ్యానం, ఇలాంటి పరీక్షలద్వారా భారతీయ శాస్త్రజ్ఞులు తమ మేధాశక్తిని వృధా చేస్తున్నారట. దర్ప ప్రదర్శన అలవాటు మనకులేదుకాని అమెరికన్లకు నిండుగాఉంది. ఎవరిలో పాలు వైపల్యాలు కారుకుంటాయి సర్వమంగళ గుణ పరిపూర్ణమయిన దేశం సృష్టిలో ఉండదు. మన లోపాల్ని మనం కప్పిపుచ్చుకోవడంలేదు. వాటిని దాచుకోవడంకూడా అసాధ్యం. చాలా లోపాలున్నాయి గనుక ఒక మహత్తర విజయాన్ని చులకనచేయడం కుసంస్కారంగాని సహృదయత కాదు. ఒక వర్తమాన దేశం స్వశక్తితో అణు విజ్ఞానశాస్త్రంలో అభివృద్ధి సాధిస్తున్నందుకు అమెరికాకు అక్కసుగా ఉంది. అంతమాత్రాన మన ప్రగతి ఆగదు. ఒకవేళ ఆగితే అది మనలోపం. అంతేగాని అమెరికాను సంతృప్తిపరచడానికి మనం మన కార్యక్రమాల్ని విరమించుకునే ప్రసక్తి లేదు.

వైజ్ఞానిక, సాంకేతిక రంగాలలో స్వశక్తితో అభివృద్ధి సాధన

అణ్వస్త్రాన్ని విజయవంతంగా ప్రయోగించిన భారతదేశం సమర్థతను గురించి అంచనాలు

న్యూఢిల్లీ, మే 20 (పి.టి.ఐ)

భారతదేశం పూర్తిగా దేశీయమైన అణ్వస్త్రాన్ని గత శనివారంనాడు ప్రయోగించడంతో వైజ్ఞానిక, సాంకేతిక రంగాలలో స్వశక్తిపై నిలబడగలిగే అవకాశాలు ఉన్నాయని స్పష్టమవుతున్నది.

ఈ అణ్వస్త్ర ప్రయోగం ద్వారా భారతదేశం అణుశక్తిని దాచి పెట్టిగలదని నిరూపణ అవుతున్నది.

భారతదేశంలో అణుశక్తిసంబంధమైన పారంపర్యమైన వాదనంతా కూడా స్వశక్తిపై ఆధారపడడమే లక్ష్యంగా ఉన్నది.

అమెరికా క్షిపణి శాస్త్రజ్ఞుల నిపుణతతో అణుశక్తి అంతగా కూడా అంతే ముఖ్యమైనదని స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ అయనకు అణుశక్తి ప్రయోజనాలను వివరించిన డాక్టర్ హోమీభాభా భావించారు.

ఇరిష్ పరిపాలన భారతదేశానికి అవిరి యంత్రంద్వారా ఏర్పడిన పారిశ్రామిక విప్లవ ఫలితాలను అందినట్లే కూడా అదుపడిన ఏస్థాయి అణ్వస్త్రం ద్వారా కలిగే విప్లవ ఫలితాలను భారతదేశానికి ముందుగానే అంచనా వేశారు స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ భాభా కూడా నిర్ణయించుకున్నారు.

1961లో నెహ్రూ ఒక ప్రకటనచేస్తూ "అణుశక్తి పరిణామాలలో గొప్ప పాత్ర నిర్వహించనున్నది ఇక్కడగాని మరోచోటగాని యుద్ధాలలో అణ్వస్త్రాలను ఉపయోగించడానికి మేము సమ్మతించే ప్రసక్తి లేదు. అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే వినియోగించవలసి యున్నది తుర్పుస్థాయి అణుశక్తి కార్యక్రమాన్ని కొనసాగించిన పక్షంలో కొద్ది సంవత్సరాలలో దాని ప్రయోజనాలను పొందగలుగుతాము లేకుండే గతంలోలవలె వెనుకబడిపోతాము" అన్నారు.

అణుశక్తి పారిశ్రామిక విధాలా సహాయం పొందిన సమయంలో సైతం మన అణుశక్తి కార్యక్రమాలు ఆశయం స్వశక్తిపై ఆధారపడడమే అందువలనే దేశంలో పూర్తిగా పరిశోధన, సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి కావాలని వారిద్దరూ కృషిచేశారు. భాభా అణుశక్తి కమిషన్ చైర్మన్‌గా ఉండగా పారిశ్రామికపరంగా అణుశక్తి పారిశ్రామిక యంత్రాలు పొందగిలి సైతం దేశంలోనే తయారు చేసేందుకు కృషి చేశారు.

1968లో అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం జరిగినప్పుడు ఆ ఒప్పందంపై సంతకం చేయడానికి భారతదేశం నిరాకరించింది అయితే అణ్వస్త్రాలను శాంతియుత ప్రయోజనాలకే భారతదేశం ఉపయోగిస్తుందా లేదా అనే విషయాన్ని అణ్వస్త్రాలు కల దేశాలు పరిశీలించడానికి అభ్యంతరమేమీ లేదని మా తరం భారతదేశం ప్రకటించింది. ఈ కారణంగా అణుశక్తి సాధనకు అవసరమైన ప్రముఖ పదార్థాలను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోవడంలో కూడా కొంత అవరోధం ఏర్పడింది.

శాంపూర్‌లోని అణుశక్తి కర్మాగారానికి యురేనియం సరఫరా చేయడానికి భారత-అమెరికా ఒప్పందం క్రింద అమెరికా సమ్మతించడమే కాక కారాపూర్ కర్మాగారాన్ని తనిఖీ చేయడానికి కూడా అమెరికాకు అధికారం ఇవ్వడం వేర ముడి పదార్థాలను దిగుమతి చేసుకొనడంలో అవరోధం కలగలేదు. కాని మన దేశానికి అంతకు పూర్వం "బారోదకం" సరఫరా చేస్తున్న కెనడా మాత్రం కొన్ని సమస్యలు తీసుకొని వచ్చింది అణ్వస్త్రాల్ని ఒప్పందంపై సంతకాలుచేసే తప్ప బారోదకాన్ని సరఫరాచేసే విషయంపదనిగాని మరోకారణం గాని చెప్పకుండానే బారోదకం కొరత ఏర్పడిందని అందువల్ల సరఫరాచేసేవీలు లేదని చెబుతూ సర్వత్రా ఇబ్బంది పెట్టింది. ఈ కారణంగా బారోదకానికి మరోదేశాన్ని అర్థించవలసిన అవసరం ఏర్పడింది. వలిగంగా బారోదకాన్ని దేశంలోనే ఉత్పత్తి చేసుకొనే పరిస్థితి తప్పనిసరి కావడమూ సంభవించాయి. అయితే అణ్వస్త్రసాధనలో అవసరమైన సహాయక వస్తువులను దిగుమతి చేసుకొనడం కూడా తప్పనే అయింది.

అందువల్ల పాక్షిక అణుశక్తి కర్మాగారం. ఇతర పథకాలకు సైతం అవసరమైన వస్తువులను దేశంలోనే తయారు చేసుకోవడానికి అణుశక్తి కమిషన్ ప్రయత్నించింది మూడు తదార్థాలు లభ్యమైన పక్షంలో అణుశక్తి కమిషన్ అవసరాల మేరకు సాధన సామగ్రిని తయారు చేయడానికి సమర్థులైన సాంకేతిక నిపుణులు మన దేశంలో ఉన్నారు. కానిచురుకొన్ని ఇబ్బందులు ఎదురైనాయి. అణుశక్తి రియాక్టర్లకు కావలసిన పదార్థాలను, ఇతర భాగాలను తయారుచేయగా ఉండరాదనే ఉద్దేశంతో అణుశక్తి కార్పొరేషన్ ఉత్తమ పద్ధతులు గల సామగ్రిని స్వీకరించవలసిన దృష్ట్యా సామగ్రి ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తులను అణుశక్తి కమిషన్ నిరాకరించడం, ఆ కారణంగా వారు అదే పనియందు మరోరకమైన పదార్థాలను ఉత్పత్తి చేసి సరఫరాచేయగల లాభాలను కోల్పోవడమూ జరిగాయి. పరిశ్రమలకు సరఫరా చేయవలసిన విషయంలో కూడా అలాగే జరిగింది. అదేవిధంగా అణుశక్తి కార్పొరేషన్ అవసరమైన పదార్థాలను కొరతనిలిచి సొంత పదార్థాలను తయారుచేయడం చాలా కష్టమే అయింది.

నిరాశకు గత శనివారంనాడు అణ్వస్త్రాన్ని విజయవంతంగా ప్రయోగించిన సందర్భంలో ఎంతో ఉత్సాహం పొంగులెత్తే దాక్టరు సేతన్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఒక ప్రకటన చేస్తూ "ఈ అణ్వస్త్ర సాధనం పూర్తిగా మనదేశంలో తయారైనదేనని ఇది గర్వించదగిన విషయమని" అన్నారు.

అమెస్టర్‌డమ్ సభలకు గోరాకు ఆహ్వానం

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, మే 20

భారత సేవకిస్టుల సంఘం అధ్యక్షుడు గోరాను అమెస్టర్‌డమ్ (హాలండ్‌లో ఆగస్టు 5 నుండి 9 వరకు జరిగే అంతర్జాతీయ హ్యూమనిస్టు నైతిక విలువల పునరుజ్జీవన సంఘం ఆధ్వర్యంలో జరుగు సభలకు ఆహ్వానించారు.

గోరా 1970లో బోస్టన్‌లో జరిగిన ఈ సంఘం సభలలో పాల్గొన్నారు గోరా జరుపబడుతున్న ఈ సభలో పాల్గొనే అర్థికంగా కొట్టుకుపోయినవారు విశాలాక్షి శ్రీమతి కమ్మి తిరాక్షిన్ కేంద్రం పక్షమల విజయవాడకు పంపబడుతుంది.

హైద్రాబాద్ జిల్లాలో రుణాల వసూళ్ళకై కలెక్టర్ ఆదేశం

హైదరాబాద్ మే 20

ఎరువుల రాయితీకై రైతులకు ఇచ్చిన రుణాలను త్వరితగతిన వసూలు చేయాలని జిల్లా కలెక్టరు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు

ఆయన ఇటీవల ఇక్కడ జరిగిన జిల్లా అధికారుల సమావేశంలో మాట్లాడుతూ ఈ రుణాలు లూన్ నిలాంతులోగా వసూలు కావాలన్న అని పాయాన్ని వ్యక్తంచేశారు.

పెద మొత్తాల రాయితీ ఉన్న రైతుల దగ్గరి నుండి ఈ వసూళ్ళను ప్రారంభించాలని కూడా ఆయన సూచించారు.

ఇబ్రహీంపట్నం సమితిలో రుణాల వసూళ్ళకై అభ్యర్థన

ఇబ్రహీంపట్నం మే 20

ఎరువుల రాయితీకై రైతులకుమంజూరు చేసిన రుణాలు తిరిగి త్వరలో వసూలు కావడానికి గ్రామ సర్పంచులు, ఇతర అధికారులు తమ పూర్తి సహకారాన్ని అందించాలని ఇబ్రహీంపట్నం సమితి అధ్యక్షుడు శ్రీ ఇ. వెంకటరెడ్డి కోరారు.

ఆయన, ఇటీవల జరిగిన సమితి సమావేశంలో రుణాల వసూళ్ళను సమీక్షిస్తున్న సందర్భంగా పెండింగా కోరారు సమితిలో ఏ పిల్ నెలలో 172 ట్యూబెక్టమీ 21 వాసక్టమీ శస్త్ర చికిత్సలు జరిగినట్లు ఆయన చెప్పారు

హరిజనులకు గృహవసతి, ఆహార దాన్యాలపంపిణీ మహిళా మండలుల నిర్వహణ, గ్రామ పంచాయితీలమధ్య క్రీడా పోటీలు సంబంధించిన వివరాలను తమకూ సమావేశంలో సమీక్షించారు.

ఫొటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం

హైదరాబాద్, మే 20

ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం సమావేశం నిన్న జరిగింది.

"ఆర్గ్ గేజర్ ఇండియా లిమిటెడ్" సంస్థకు చెందిన ప్రధాన అధికారి శ్రీ ఆర్. ఎల్. నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. వెంకటేశ్ స్వాగతం చెప్పారు.

ఫొటోగ్రాఫర్ల చిత్రాలను వివరిస్తూ శ్రీ వి. కోదేశ్వరరావు, శ్రీ ఆర్. ఎల్. నారాయణకు ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు.

శ్రీ పి. ఎస్. రావు వందన సమర్పణ చేశారు.

'పురుషులతో సమానంగా ఆస్తి హక్కు లభిస్తేనే స్త్రీ సముద్ధరణ సాధ్యం'

నన్నపనేని వెంకటరావు అభిప్రాయం

తెనాలి, మే 20 (పి.టి.ఐ)

పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా ఆస్తిహక్కు లభించనిదే భారతీయ మహిళ సముద్ధరణ సాధ్యంకాదని మాజీశాసన సభ్యురాలు శ్రీ నన్నపనేని వెంకటరావువిన్న అభిప్రాయపడ్డారు

తెనాలిలో శాంతి మహిళా మండలి ప్రాంతీయోత్సవ సభలో మాట్లాడుతూ ఇలా హీన వర్గాల మహిళలకు జాగృతి మేల్కొల్పవలసిన అవసరముందని ఆయన అన్నారు

గృహ కార్యకర్త శ్రీమతి హేమలతా లవణం ఈ మహిళా మండలికి ప్రాంతీయోత్సవం జరిపారు. దేశంలో కుటుంబాన్ని సమాజాన్ని సృష్టించడానికై కుటుంబ నియంత్రణ పోత్సహించాలని ఆమె మహిళలను కోరారు.

స్థానిక వి ఎస్ ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీమతి ఎంజెలా స్టోబుసేకరా అధ్యక్షత వహించారు ముందలి అధ్యక్షురాలు శ్రీమతి పాలెంద్ర కోటేశ్వరి కార్యదర్శి శ్రీమతి కోడాలకృష్ణకుమారి తదితరులు ప్రసంగించారు.

నిజామాబాద్ ముదిరాజ్ సంఘం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, మే 20

నిజామాబాదు జిల్లా ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరాములు, నాయకత్వములో శ్రీయుతులు వి నర్సింహులు యాడ్లి చిన్నలి.గయ్య గంగారెడ్డి, రందోడీలాల్, రవిందర్ కుమార్, వి యాసీ వర్మ, మురియ యస్.యస్. వర్మ జిల్లాలోని ముఖ్య కేంద్రాలు పర్యటించి హైద్రాబాదులో ఆఖరి వారంలో జరుగనున్న ముదిరాజ్ మహాసభలు ప్రాధాన్యత వివరించి, అధిక సంఖ్యలో పాల్గొనవలెనని ముదిరాజ్ సభ్యులను కోరినారు

కర్నూలు జిల్లా దుర్ఘటనపై మేజిస్ట్రేట్ విచారణకు కలెక్టర్ ఉత్తర్వు

మృతుల సంఖ్య 26 కు పెరుగుదల

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 20

పెదకడబూడి. అక్కడికి సమీప గ్రామాలలో కలి సారా త్రాగి పలువురు మరణించిన సంఘటన గురించి మెజిస్ట్రేట్ విచారణ జరిపించడానికి గుంటూరు జిల్లా కలెక్టరు ఉత్తర్వు జారీ చేశారు.

కల్తీ మద్యాన్ని సేవించి ఇప్పటికే అస్వస్థులుగా ఉన్నవారికి చికిత్స చేయడం కోసం గుంటూరు నుండి ఆయా గ్రామాలకు డాక్టర్లను, పంపించారని, మంత్రులను కూడా సంబంధ పరిపాలనా అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

ప్రభుత్వ డిస్టిలరీల నుండి సారాయిలను సేకరించి పరీక్షలు జరిపించాలని ప్రభుత్వం గుంటూరు కలెక్టరుకు ఆదేశించింది.

కల్తీ మద్యం ఎక్కడి నుండి సరఫరా అయినదో తెలుసుకొన్నారని, ఐతే ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదనీ ఆయన చెప్పారు.

సారా విల్లలను సీలుచేసారని, ముందు జాగ్రత్త దృష్ట్యా ప్రభుత్వం సరఫరాచేసిన సారాయికూడా పరీక్ష చేయిస్తున్నారని అధికార ప్రతినిధి చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఆదేశాలపై పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ ఆబిన్ సలామ్‌ఖాన్, ఎక్సైజ్ కమిషనర్ శ్రీ అనిల్ దేవేడు మంగళగిరి వెళ్ళి, దర్యాప్తును స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

మరి ఇద్దరి మృతి

గుంటూరు:- నిన్న కల్తీసారా తాగిన మరి ఇద్దరు వ్యక్తులు నేడు మరణించడంతో మృతుల సంఖ్య 26 దాకా పెరిగినది.

21 మంది ఇంకా గుంటూరు జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

కలెక్టరు, పోలీసు డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్, జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఆ ప్రాంతంలో మకాంచేసి, కల్తీ సారా తాగి అస్వస్థులైన బాధితులని గురించడంకోసం తర్కలు తీసుకుంటున్నారు.

ఈ దుర్ఘటనపై దర్యాప్తును కోరిక ప్రాంతి సి.ఐ.డి విభాగంచేపట్టాలని పోలీసు ఇన్స్పెక్టరు జనరల్ ఆదేశించిన వలికంగా దర్యాప్తు విశ్వాసాలకై వగరంతుండిపోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ మంగళగిరికి వెళ్ళి వెళ్ళారు.

పెదవడ్లపూడి దుర్ఘటన గ్రామాలలో దాదాపు రెండుసంవత్సరాలనుండి కల్తీ సారా సేవించారని ఇక్కడకు అధికారులు అందిస్తున్నారు.

కల్తీసారా 'రెక్టిఫైడ్ స్పిరిట్'గా నిర్ధారణ

ఎక్సైజ్ కమిషనర్ వెల్లడి

గుంటూరు మే 30 (పి.టి.ఐ)

పెదవడ్లపూడి, పరిసర గ్రామాలలో పలువురు మృతికి కారణమైన కల్తీసారా "రెక్టిఫైడ్ స్పిరిట్" అని ఎక్సైజ్ కమిషనర్ శ్రీ అనిల్‌దేవ్ వేడు ప్రకటించారు.

కల్తీసారాలో "మిథైల్‌ఆల్కహాల్" కలిపినట్లు తొలిదశలో అనుమానించారు.

కల్తీసారా తాగి అస్వస్థులై పలువురుండే గ్రామాలను శ్రీ దేవ్ సందర్శించారు. గుంటూరు జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను కూడా ఆయన కలుసుకున్నారు.

కల్తీసారాను ఇద్దరు కంట్రాక్టర్లు పాడరాబాద్‌నుండి తెప్పించారనీ ప్రభుత్వం సరఫరా చేసిన సారాతోపాటు కల్తీసారాను కూడా తమ యజమాన్యాలలోని వివిధదిపోల ద్వారా అమ్మించారని శ్రీ దేవ్ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు

కల్తీసారా శాంపిల్సును, ప్రభుత్వం సరఫరా చేసిన సారా శాంపిల్సును పరీక్షించగా, కల్తీసారా "రెక్టిఫైడ్ స్పిరిట్" అనీ, అదికూడా కలుషితమైన పదార్థం అని నిలిచి పడిన ఆయన తెలిపారు. ప్రభుత్వం సరఫరాచేసిన సారాలో లోపమేదీ వ్యక్తం కాలేదని అన్నారు.

కల్తీసారా సేవించి వివిధ గ్రామాలలో సుమారు 280 మంది జ్వరి గస్తు లయ్యారనీ, అది సేవించిన మీదట వికారం, వాంతులు. ఉదరశోకంలో మంట మొదలైన లక్షణాలు కనిపించాయని శ్రీ దేవ్ తెలిపారు.

మరణించిన 26 మంది వ్యక్తుల కుటుంబాలకు గుంటూరు జిల్లా కలెక్టర్ 200 రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేశారు.

లాపోన్‌లో కృత్రిమ వర్షాలకై అమెరికా విఫల యత్నం

216 లక్షల డాలర్ల దుబారా

వాషింగ్టన్, మే 20 (యు.పి.ఐ)

216 లక్షల డాలర్ల వ్యయంతో అగ్నేయ ఆసియాలో అడవి సంవత్సరాలపాటు కృత్రిమంగా వర్షాలు కురిపించడానికి పెంటగాన్ ప్రయత్నించినట్లు శనివారం వెల్లడైనది. అయితే దీనివల్ల కొన్ని అనవసర ఖర్చులు మాత్రమే పడాయని కూడా వెల్లడైనది.

సెనేట్ విదేశీ సంబంధాల ఉపసంఘం మార్చి 20వ తేదీన జరిపిన విచారణలో యీ రహస్య పథకాలు వెల్లడైనాయి. సెనేటర్ క్లైబోర్న్ పెల్ యీ విషయం చెప్పారు.

హెచ్ఆర్ విమానాలు సి.130 విమానాలు మొత్తం 2602 ప్రయాణాలు జేపి మేఘాలపై వెండి సీసం అయోడైడ్ పొడి రజాయి. "హోచిమిన్ ట్రయిల్ ప్రాంతం"లో కృత్రిమ వర్షాలు కురిపించాలని పెంటగాన్ నివేదయత్నాలు చేసినదని ఆయన చెప్పారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన హోమియో ఫార్మాస్యుత్రి

(ఆంధ్రభూమి పత్రికా)

హైదరాబాద్, మే 20

అయోనూర్య స్మారక సంఘ భవనం ఆవరణలో నెలకొలిన హోమియో ఫార్మసీ ప్రత్యేక అంధ్రభూమి మేనేజింగ్ ఎడిటర్ శ్రీ కె. ఆర్. సుందరాపాత్ర నేడు ప్రారంభోత్సవం చేశారు. ఈ వైద్యశాలను వెలకొలిపి తూర్పు హైదరాబాద్ లయన్స్ క్లబ్‌కు ఆయన అభినందించారు

లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా ఎన్నికైన శ్రీ ఎ. ఎం. గోవర్ధన్ హోమియో వైద్యులకు యోగ్యతా పత్రాలు ప్రదానం చేసారు అయోనూర్య స్మారక హోమియో సంఘం కార్యదర్శి డాక్టర్ ఎన్. కృష్ణారావు చేసున్న సేవను ప్రశంసించారు

ఈ సందర్భంలో జరిగిన సభకు తూర్పు హైదరాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ హీరాలాల్ జీపీ అధ్యక్షత వహించారు కార్యదర్శి శ్రీ ఎం. రామయ్య తొలుత స్వాగతం చెప్పారు.

డాక్టర్ ఎన్ కృష్ణారావు డాక్టర్ పి. నాగేశ్వరరావు, డాక్టర్ కె. శంకరం, డాక్టర్ ఎన్. రామయ్య హోమియోపతి వైద్య విధానం విశిష్టతను వివరించారు.

శ్రీ గోపాలన్నాయక్ వందన సమర్పణ చేశారు.

సమాచారశాఖ డైరెక్టర్ శ్రీమతి సిన్హాకు వెండితెర విందు

(ఆంధ్రభూమి పత్రికా)

హైదరాబాద్, మే 20

సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ శ్రీమతి శ్రీ రాజ్యం సిన్హాకు "వెండితెర" నేడు విందు చేసినది. ఈ సంబంధంలో మాట్లాడుతూ పత్రిక సంపాదకుడు శ్రీ వి. ఎ. వి కాండిల్య దేవవ్రత పరిశ్రమలో తారికి, ముఖ్యంగా హైదరాబాద్‌లో చిత్రాల నిర్మిస్తున్న తారికి ప్రభుత్వం తమకేమీ చేయడంలేదనే అసంతృప్తి ఒక రకటి ఉన్నదని చెప్పారు. దీనికి అభ్యర్థులు వకాలంలో ఇవ్వకపోవడం, సబ్సిడీ వంటివిలో జాప్యం జరగడం మొదలగునవి కారణాలని, ఇప్పుడు వచ్చిన కొత్త డైరెక్టర్ ఈ పరిస్థితిని తక్కువ చిద్దాలని సూచించారు.

శ్రీమతి శ్రీ రాజ్యం సిన్హా మాట్లాడుతూ ప్రభుత్వాధికారిగా తాను మంత్రుల పరిహారిదర్శకత్వానికి లోబడి చేయగలిగిన దంతా చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ విందుకు విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణరావు మాజీ మంత్రి శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి చలన చిత్ర దర్శకుడు శ్రీ కృష్ణ పౌరాణి సూడియో రెసిడెంట్ డైరెక్టర్ శ్రీ టి. డి. ప్రసాదరావు నిర్మాతలు టి. బాబులాల్‌రాడ్ జి. లక్ష్మీరావు, పంపిణీదారులు శేషగిరిరావు హరిశ్చన్ద్ర తదితర చిత్ర వ్యవసాయాలను చూడే సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఎం. వి. భారతి పత్రికా ప్రతినిధులు హాజరైనారు.

మంగళగిరి వద్ద ఎడ్ల బండిని లారీ ఢీకొనగా ముగ్గురి మృతి

హైదరాబాద్ మే 20 (పి.టి.ఐ)

గుంటూరు నిన్న నిడుదున్న లారీఒకటి నిన్న మంగళగిరి శివార్లలో ఒక ఎడ్ల బండిని ఢీకొన్న సంఘటనలో ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు వీ డక్క డక అందిన అధికార సమాచారంవల్ల తెలుస్తున్నది

ఈ ప్రమాదంలో బండికి కట్టిన ఒక ఎద్దు కూడా మరణించినది.

జనవాక్యం

చిరిగిన కరెన్సీ నోట్లు

ఆర్యా,

చిరిగిన కరెన్సీ నోట్లను మార్చుకోవడానికి నగరంలో ఒక్క రిజర్వ్ బ్యాంకు ప్రధాన కార్యాలయంలోనే సౌకర్యం ఉన్నది. ఇది చేసిన కారణం వల్ల అటువంటి నోట్లు ఎక్కువగా వస్తున్నాయి. సామాన్య ప్రజలు బాలిని మార్చు కోలేందే కనమవుతున్నది అందువల్ల నగరంలోని రిజర్వ్ బ్యాంకు శాఖలన్నిటిలోనూ ఆ సౌకర్యం కల్పించాలని విజ

రామన్నపేటనమితిలో అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు

రామన్నపేట, మే 20

నల్లగొండజిల్లా రామన్నపేట పంచాయతీ సమితి స్థాయీ సంఘాలన్నీ కమిటీ అధ్యక్షులు శ్రీ కె. రంగారావు అధ్యక్షతన ఇటీవల సమావేశమై సమితిలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను కేటాయించారు.

పాఠశాలలో గదుల నిర్మాణానికి 45 వేలు, రోడ్ల మరమ్మతులకు 40 వేలు, కాలనీ రోడ్లు నిర్మించడానికి 10 వేలు, ఏకోపాధ్యాయ కార్యక్రమాలకు 4080 రూపాయలు, మహిళా సంక్షేమానికి 2600 కేటాయించారు.

తెలుగు శబ్దసర్వస్వ రచనా కార్యక్రమం

అధ్యాపకుల సదస్సు వీడ్కోలు సమావేశంలో విద్యామంత్రి ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మే 20

దేశంలోని వివిధ యూనివర్సిటీలలో తెలుగు భాషాధ్యాపకులు, అధ్యాపకుల సదస్సు ముగింపు సమావేశంలో విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు తెలుగు శబ్ద సర్వస్వ గ్రంథ రచనకు శ్రీకారం చుట్టి ప్రారంభోత్సవం చేశారు.

శనివారం నాడు సాయంత్రం తెలుగు అకాడెమీ భవనంలో జరిగిన ఈ వీడ్కోలు సమావేశానికి విద్యాశాఖ కార్యదర్శి శ్రీ దిలీప్‌రామ్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో విద్యామంత్రి మాటాడుతూ విద్యార్థులు ఇంగ్లీషువైపు మొగ్గుతున్నారని, తెలుగుమీడియంలో చదువుకుంటే తమ భవిష్యత్ ఏమైపోతుందోనని ఆందోళన చెందుతున్నారని అన్నారు. శాసన సభ్యులు కూడా ఇదివరకు తెలుగు కాలాంతరి ఉపన్యాసాలు ఇచ్చినవారు మరి ఇంగ్లీషు మీడియం సెక్షన్లు కావాలంటున్నారని మంత్రి చెప్పారు. అయినా స్థాయి వరకు తెలుగును అధికార భాషగా ప్రవేశపెట్టామని ఆ అధికార భాష కన్నడమారం కూడా తెలుగు మీడియం, ఇంగ్లీషు మీడియం, మాదిరిగానే ఉన్నతి అని మంత్రి అన్నారు.

శ్రీ దిలీప్‌రామ్ తమ ప్రసంగంలో ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి తగినంత ప్రాధాన్యమివ్వాలని అన్నారు. అకాడెమీ వదిలి అయన ప్రసంగించారు

అనంతరం అకాడెమీ అధ్యక్షులు డాక్టర్ పి. యస్. ఆర్. అప్పారావు ఈ మూడు రోజుల సదస్సులో చర్చించిన అంశాలపై తీసుకున్న నిర్ణయాలపై వివరిస్తూ సమర్పించారు. మాతృభాషగా తెలుగు బోధనకు ఉద్దేశించిన సదస్సు పాఠ్యాంశాలను, పాఠ్యక్రమాలను సవరించాలని నిర్ణయించినది. ప్రతురాలకు సంబంధించిన సదస్సు పరామర్శ గ్రంథాలు స్వతంత్ర గ్రంథాలు పంచవర్ష ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించినది పాఠశాల సంబంధించిన విభాగం పరిశోధన పద్ధతులపైన మార్గదర్శకమైన గ్రంథాన్ని ప్రతికను ప్రతురించాలని నిర్ణయించినది మూడు విశ్వవిద్యాలయాలు పరిశోధనా సమన్వయసంఘం ఉండాలని దానికి తెలుగు అకాడెమీ కన్వీనర్‌గా ఉండాలని నిశ్చయించారు పరిభాషా సంబంధించి స్వాతంత్ర్యోత్తర స్థాయి పరిశోధనా స్థాయిలోనూ తెలుగు పదిష్టమైన మాధ్యంగా ఉండగలదని విశ్వాసాన్ని వ్యక్తపరిచారు.

పాలనాభాషగా తెలుగులో అంశంపై జరిగినవర్క్‌షాప్‌లో సమూలమైన మార్పులు తీసుకురావాలి. ఇంగ్లీషు తెలుగు నిఘంటువును పరిష్కరించాలని నిర్ణయించారు.

శ్రీయుతులు దేవులపల్లి రామానుజరావు, దేవులపల్లి లక్ష్మీరంజనం, వి. సర్వేశ్వరరావు దర్శనం వివరిస్తూ ప్రసంగించారు.

డాక్టర్ వి. రాధాకృష్ణ ధన్యవాదాలర్పించారు.

సంప్రదించండి **150 సంవత్సరాలు**

డాక్టర్ మాలిక్ ఆర్. ఎమ్. పి.

జలుబు, కీళ్ళ, అన్నివిధములైన బలహీనతలకు నమ్మకంగాను ప్రత్యేకంగాను వయం చేయగల విపులమైన వైద్య సౌకర్యం 150 సంవత్సరాల నుండి పేరు పొందినదని మరువకండి.

సంప్రదించు వేళలు ఉదయం 9.00 నుండి 1.00 గంటల వరకు సాయంత్రం 6.00 నుండి 8.00 గంటలు

మోడరన్ డిస్పెన్సరీ బాక్స్: 8140

మొదటి అంతస్తు వెంకటేశ్వరాటాకీస్ ప్రక్కన రాయలబజారు హైదరాబాదు. 29

RESULT OF MID DRAW
MADHYA PRADESH STATE LOTTERY

RESULT OF DRAW HELD ON 17-5-74

FIRST PRIZE OF RS. 5000/-
(ONE IN EACH SERIES)

Q 0117814 S 0112756
R 0183223 T 0122195

SECOND PRIZE OF RS. 1000/-
(ONE IN EACH SERIES)

Q 0123554 S 0152520
R 0102656 T 0172400

THIRD PRIZE OF RS. 500/-
(TWO IN EACH SERIES)

Q 0184311 R 0197677 S 0113281 T 0166337
Q 0176982 R 0112388 S 0166933 T 0138156

NEXT MID DRAW ON 29-5-74
MAIN DRAW ON 9-6-74

The result published in the Madhya Pradesh Gazette shall be deemed to be official announcement of the result of the draw.

INVEST A RUPEE — YOU MAY WIN A LAKH

మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయము
కరీంనగర్.

నెం: 62/ఇ1/66-67 తేదీ: 10-5-1974

టెండరు ప్రకటన

దిగువ తెల్పిన పనులకు కరీంనగర్ మున్సిపాలిటీలో రిజిస్టరైన కంట్రాక్టర్లనుండి సీలు చేయబడిన టెండరు ఆహ్వానించబడుతున్నవి. టెండరు దిగువ పంతకం చేసిన వారి కార్యాలయమునకు 31-5-1974న తేది సాయం కం 4-00 గంటలలోగా చేరాలి అని అదే రోజున సాయంత్రం 4-30 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో తెరవబడును. అభిలాషగల మున్సిపల్ కంట్రాక్టర్లు ప్రాత పూర్వకంగా కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్, కరీంనగర్ మున్సిపాలిటీ 28-5-1974న తేదిలోగా దరఖాస్తు చేయాలి టెండరు షెడ్యూళ్లను మున్సిపాలిటీ నుండి 28-5-1974న తేది నుండి కార్యాలయపు వేళల్లో పనికెదురుగా తెల్పిన పెరకు తెల్లించి పొందవచ్చును.

టెండరుదారు అంతకు ఆరీదులో 2½% వంతున ధరావతు పెరగా మున్సిపల్ ఆఫీసులో చెల్లించి సదరు రసీదును టెండరు ఫారంతో జతపర్చాలి. తక్కువ టెండరును అంగీకరించుటకు మున్సిపల్ కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు బాధ్యులు కారు.

క్రమ సం.	పని పేరు	అంతకు పెరగ	2½% వంతున ధరావతు పెరగ	పూర్తి చేయుటకు గడువు	టెండర్ ఖరీదు
1.	ఎల్.ఐ.జి హౌస్ పథకం ప్రకారము 2 డి ఆర్.టి. జత నిర్మించుటకు.	28 800/-	708/-	6 నెలలు	12.88

కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్
కరీంనగర్ మున్సిపాలిటీ

జీవిత భీమా సంస్థ పాలసీదారుల లాభము కొరకు ప్రకటించబడినది.

జీవిత భీమా సంస్థ నుండి ఏప్రిల్ 1 నుండి మే 31 వరకు అద్వితీయమైన తగ్గింపు సదుపాయము

సగములో ఆపివేసిన పాలసీ మీ కుటుంబమునకు ఆధారము కాజాలదు.

ప్రతి రోజూ జీవిత భీమా సంస్థ 1200లకు పైగా విశ్వాసము చేసే పాలసీలలోనూ, చాలా మంది రిక్త హస్తాలతో వెళ్ళి పోతారు. ఎందువల్లనంటే అంతమైన పాలసీలు ఎవరికీ కూడా లాభము చేకూర్చవు.

మీ పాలసీ ఎలా అంతమవుతుంది?

మీరు మీ ప్రీమియమ్‌ను కట్టవలసిన తేదీ నాడు కట్టకపోతే, మీకు ఒక నెల అదనముగా దొరుకుతుంది. దీని తరువాత నిలవ బాకీ ప్రీమియమ్‌ను మీరు వడ్డీతో కట్టవచ్చును. మీరు ప్రీమియమ్‌లను, వడ్డీని 6 నెలలలోగా చెల్లించకపోతే మీ పాలసీ అంతమవుతుంది.

మీరు మీ పాలసీని ఎలా పునరుద్ధరించవచ్చును?

మామూలు పరిస్థితులలో, మీరు మీ నిలవ బాకీలను వడ్డీతో సహా చెల్లించడముతోపాటు వైద్య పరీక్ష కూడా చేయించుకోవాలి.

కాని, "మీ పాలసీ రక్షణ" ప్రచారము క్రింద, ఏప్రిల్ 1, మే 31 మధ్య మాత్రమే మీకు ప్రత్యేక తగ్గింపులు దొరుకుతాయి.

మీ కుటుంబ భవిష్యత్ రక్షణకు ఇది సహాయపడుతుంది అని మీకు నమ్మకము కల్గడంవల్లనే మీరు మీ పాలసీని తీసుకున్నారు. కాని శాశ్వతమైన కష్టాలవలన పాలసీ అంతమైంది. మీకు అతి ప్రియమైనవారి భవిష్యత్ రక్షణ కొరకు మీ రెండవ అవకాశాన్ని పోగొట్టుకోవద్దు. దీనిని రేపటికి వాయిదా వేయవద్దు.

నేడే మీ పాలసీని రక్షించుకోండి. మీ జీవిత భీమా సంస్థ ఏజంటును చూడండి, లేదా అతి దగ్గరైన మా ఆఫీసుకు వెళ్ళండి.

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ఉపఖండంలో శాంతి పెకింగ్‌కు ఇష్టం లేదని 'ప్రవ్దా' విమర్శ

మాస్కో మే 20 (పి. టి. ఐ)

భారత ఉపఖండంలో ఉద్రిక్తతలు కొనసాగాలని కోరేశక్తులను విమర్శిస్తూ, చైనాతో పాటు పాకిస్తాన్‌లోని కొన్ని వర్గాలు కూడా సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రవ్దా విమర్శించింది.

పాకిస్తాన్‌లోని వితండవాద శక్తులు, పెకింగ్ నాయకత్వము మాత్రము ఉపఖండంలో తిరిగి పాతధారణ పరిస్థితులు ఏర్పడాలని కోరుకోవడంలేదు. అని 'ప్రవ్దా' వ్యాఖ్యానించింది.

రుటో ప్రభుత్వం కుదుర్చుకున్న అణ్వస్త్ర ఒప్పందాలను సమీక్షించడంతో సహా సద్దుపనులు చేసినా గత ఒప్పందం కుదుర్చుకోవాలని పాకిస్తాన్‌లోని ఒక పార్టీ చేసిన సూచనను ప్రవ్దా ఈ సందర్భంలో పేర్కొన్నది.

రుటో ఇటీవల పెకింగ్ సందర్శించి నప్పుడు వైస్ ఛైర్మన్ ఉప ప్రధాని టెంగ్‌సియావోపింగ్ భారత పాకిస్తాన్ దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడేటట్లు చర్చలు జరపాలని మాట్లాడారని కూడా ప్రవ్దా విమర్శించింది.

ఇందూరు సమితిలో మందుల విభాగం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ మే 20

నిజామాబాద్ సూపర్‌బజార్ ఇందూరు సమితిలో మందుల విభాగాన్ని ఇటీవల ప్రారంభించారు నిజామాబాద్ అప్పర్ సూపరింటెండెంట్ డాక్టర్ హెచ్. డి. అన్నారావు అధ్యక్షత వహించారు.

చేనేత దర్యాప్తు సంఘం సభ్యత్వం

వరంగల్, మే 20

చేనేత పరిశ్రమ వ్యవహారాల దర్యాప్తు సంఘంలో శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీని సభ్యుడుగా నియమించారని వరంగల్ జిల్లా చేనేత కార్మికుల శ్రీ తూడన రాజమల్లు ప్రకటించారు. శ్రీ బి. శ్రీరాములుకూడా ఆ సంఘంలో సభ్యునిగా నియమించాలని సూచించారు

గ్రామస్థుల విరాళాలతో సారంగపురంలో స్కూలు గదుల నిర్మాణం

కర్నూల్, మే 20

నిర్మల్ కాలూకా, సారంగపురం అప్పర్ ప్రైమరీ స్కూలు భవనంలో అదనంగా ఒక తరగతి గదుల నిర్మాణానికి ఆ గ్రామస్థులు తర్జనభర్జన గైకొన్నారు.

దీనికి అవసరమైన 19 వేల రూపాయలను తలాంచారు. విరాళాలు వసూలు చేయడం, కాలక్షేపరచడం ద్వారా పేకరించారు.

విద్యార్థుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నందువల్ల వారి అవసరాలు తీర్చడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ కిషన్, పంచాయతీ సభ్యులు శ్రీయుతులు పోతన్న, కాంయ్య చొరవ తీసుకొని ఈ నిర్మాణ కార్యక్రమానికి పూనుకొన్నారు.

త్వరలోనే పని నిర్మాణం పూర్తి అవుతుంది.

పది వేల రూపాయల వ్యయంతో ఈ గ్రామంలో ఒక దర్శనాలయంకూడా నిర్మించబోతున్నారు.

ఉప్పునూతలలో చాపల తయారీ కేంద్రం నిర్వహణ

అర్బంపేట మే 20

ఉప్పునూతలలో ఏర్పాటు చేసిన చాపల తయారీ కేంద్రాన్ని 8 వేల 328 రూపాయల అర్బుతో మరొక సంవత్సరకాలం పాటు కొనసాగించడానికి అర్బంపేట సమితి నిర్ణయం గైకొన్నది.

సమితి అధ్యక్షుడు శ్రీ ఎన్. గోపాల్ రెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగిన రెండవ స్థాయీ సంఘ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం గైకొన్నారు.

ఈ కేంద్రంలో ప్రస్తుతం 20 మందికి శిక్షణను ఇస్తున్నారు. శిక్షణ ముగిసిన పిమ్మట చాపల తయారీ పరిశ్రమను స్వతంత్రంగా నిర్వహించడం ద్వారా వారికి ఉపాధి కలుగుతుంది.

సమితి బాలవస్థాయీ సంఘం కూడా ఇటీవల సమావేశమై సమితిలో 8 కుట్టు నేత కేంద్రాలను ఏర్పాటు చేయాలని తీర్మానించింది. 840 రూపాయల అర్బుతో ఈ కేంద్రాలను ఆరునెల్లపాటు నిర్వహిస్తారు.

ఈ ఏడాది అర్బంపేటలో 8 వేల 779 రూపాయల అర్బుతో దుస్తుల తయారీ కేంద్రాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ కిషన్, పంచాయతీ సభ్యులు శ్రీయుతులు పోతన్న, కాంయ్య చొరవ తీసుకొని ఈ నిర్మాణ కార్యక్రమానికి పూనుకొన్నారు.

త్వరలోనే పని నిర్మాణం పూర్తి అవుతుంది.

పది వేల రూపాయల వ్యయంతో ఈ గ్రామంలో ఒక దర్శనాలయంకూడా నిర్మించబోతున్నారు.

ఉప్పునూతలలో చాపల తయారీ కేంద్రం నిర్వహణ

అర్బంపేట మే 20

ఉప్పునూతలలో ఏర్పాటు చేసిన చాపల తయారీ కేంద్రాన్ని 8 వేల 328 రూపాయల అర్బుతో మరొక సంవత్సరకాలం పాటు కొనసాగించడానికి అర్బంపేట సమితి నిర్ణయం గైకొన్నది.

సమితి అధ్యక్షుడు శ్రీ ఎన్. గోపాల్ రెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగిన రెండవ స్థాయీ సంఘ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం గైకొన్నారు.

ఈ కేంద్రంలో ప్రస్తుతం 20 మందికి శిక్షణను ఇస్తున్నారు. శిక్షణ ముగిసిన పిమ్మట చాపల తయారీ పరిశ్రమను స్వతంత్రంగా నిర్వహించడం ద్వారా వారికి ఉపాధి కలుగుతుంది.

సమితి బాలవస్థాయీ సంఘం కూడా ఇటీవల సమావేశమై సమితిలో 8 కుట్టు నేత కేంద్రాలను ఏర్పాటు చేయాలని తీర్మానించింది. 840 రూపాయల అర్బుతో ఈ కేంద్రాలను ఆరునెల్లపాటు నిర్వహిస్తారు.

ఈ ఏడాది అర్బంపేటలో 8 వేల 779 రూపాయల అర్బుతో దుస్తుల తయారీ కేంద్రాన్ని స్థాపించాలని కూడా నిర్ణయించారు.

మండలంలోని ఏడెకా ఒక గ్రామంలో 8 వేల 848 రూపాయల అర్బుతో బాలవాడిని స్థాపించాలని ఈ స్థాయీ సంఘం తీర్మానించింది.

బలహీన వర్గాలకోసం అదనంగా నిధులు

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు సమావేశంలో ఎమ్. వి. రాజగోపాల్ సూచన

మహబూబ్‌నగర్, మే 20

బలహీనవర్గాల పథకాలకై జిల్లా పరిషత్తులు తమ సొంతాలు నిధులు నుండి 15 శాతం మేరకు అర్బు కేటాయించి పంచాయితీల్ కమిషనర్ శ్రీ ఎమ్ వి. రాజగోపాల్ సూచించారు.

ఇక్కడ ఇటీవల జరిగిన జిల్లా పరిషత్ సమావేశానికి అయన హాజరయ్యారు.

జిల్లాపరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎమ్ గోపాలరెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు

జిల్లా కలెక్టర్ శ్రీ సయ్యద్ హైదర్‌ఖాన్ మాట్లాడుతూ జిల్లాపరిషత్ ఉపకారాలకి అవసరమయ్యే ఎరువుల మొత్తాల వివరాలను ఈ నెలాఖరులోగా తెలియజేయాలని సమితులు అధ్యక్షులకు చెప్పారు.

అలంపూర్ ఉపఎన్నికలలో రాష్ట్ర శాసన సభకు ఎన్నికైన శ్రీ రాజశేఖరరెడ్డి పరిషత్ సభ్యుడుగా ప్రమాణ స్వీకారం చేశారు.

కరీంనగర్ జిల్లాలో పన్నుల వసూళ్ళలో జగిత్యాల ముందంజ

కరీంనగర్, మే 20

కరీంనగర్ జిల్లా సమన్వయ సమావేశం నేడు జిల్లాకలెక్టర్ శ్రీ ఎస్. వెంకటరామయ్య అధ్యక్షతన జరిగింది.

జిల్లాలోని మొత్తం 725 గ్రామ పంచాయితీలలో 118 పంచాయితీలు మూడో నూరు పాళ్ళ పన్నులు వసూలు చేశాయనీ, జిల్లాలోని మొత్తం 14 సమితులలో నూతనగిత్యాల సమితి మొత్తం 26 గ్రామ పంచాయితీలలో మూడో నూరుపాళ్ళ పన్నులు వసూలుచేసి ప్రథమ స్థానం సంపాదించుకున్నదనీ జిల్లా కలెక్టర్ చెప్పారు.

మెట్పల్లి సమితి 21 గ్రామ పంచాయితీలలో మూడో నూరుపాళ్ళ పన్నులు వసూలు చేసి ద్వితీయ స్థానం సంపాదించుకున్నదనీ జిల్లా మొత్తంలో వ్యవసాయ పన్నులు 36 లక్షం 49 వేలు వసూలు కావలసియుండగా 20 లక్షల 67 వేల వసూలు అయినాయనీ యిది 57 శాతం వసూళ్ళను సూచిస్తున్నదనీ అయన అన్నారు.

వేముల వాడకు బస్సుల సౌకర్యం పెంచాలని విజ్ఞప్తి

వేములవాడ మే 20

రాష్ట్రంలోని ముఖ్య యాత్రాస్థలాలలో ఒకటైన వేములవాడ సందర్శించే యాత్రికులు బస్సుల సౌకర్యం సరిగాలేక చాలా ఇబ్బందులు పాలవుతున్నారని గ్రామపంచాయత్ సభ్యుడు శ్రీ పత్తాపేటం దమోదర్ ఇటీవల అధికారులకు తెలియ జేశారు

కరీంనగర్, కామారెడ్డి డిపోల నుండి రోజూ వేములవాడ మీదుగా నడుపుతున్న బస్సులు చాలినంతగా లేవనీ అంతేకాక ఈ రూట్‌లో ఒకటి రెండు బస్సులు మినహా మిగతా బస్సుల నిర్వహణను కామారెడ్డి డిపోకు అప్పగించిన నాటి నుండి బస్సుల రాకపోకలు మరింత అధ్వాన్నంగా తయారయినాయనీ అయన అన్నారు. కామారెడ్డి డిపో అణచివేయనీ తిరిగి కరీంనగర్ డిపోకు అప్పగించి నిర్ణీత సమయాలకు బస్సులు నడిపేటు చూడాలనీ బస్సుల సంఖ్యను పెంచాలనీ అయన విజ్ఞప్తి చేశారు

నిజామాబాదుజిల్లా సినిమా ఎంప్లాయీస్ యూనియన్

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, మే 20

నిజామాబాదుజిలా సినిమా ఎంప్లాయీస్ యూనియన్ సర్వసభ్య సమావేశం శ్రీ కె. వెంకటేశ్వరు అధ్యక్షతన జరిగి 1974-75 సంవత్సరమునకై క్రింది కార్యవర్గంఎన్నుకొనబడింది.

అధ్యక్షులు: శ్రీ కె. వెంకటేశ్వర్లు
ఉపాధ్యక్షులు: శ్రీ రాజయ్య, శ్రీ అత్తర్ (పధాన కార్యదర్శి: శ్రీ షేక్ మహబూబ్
సంయుక్త కార్యదర్శులు: శ్రీ గంగారామ్ శ్రీ ప్రభాకర్ కోశాధికారి: శ్రీ ఘనశ్యామ్.

సమావేశం తరువాత 10 మంది కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకొన్నది.

రైల్వే సమ్మెను బలపరుస్తూ, యీసందర్భంలో జరిగిన పోలీసు దాడులను కార్మికులను వెంటనే విడుదల చేయాలని, తమ కోర్కెల గురించి ఒక మెమొరాండంను సినిమా థియేటర్ల యజమానులకు త్వరలోనే సమర్పించ కలిగిన రెండు తీర్మానాలను సమావేశం ఆమోదించింది.

కరీంనగర్ జిల్లా పరిషత్తు సమావేశంలో ప్రధాని 'మొండి' వైఖరి కార్మికవర్గానికి సవాలు

పార్లమెంట్ సభ్యుడు కల్యాణసుందరం హెచ్చరిక

మద్రాసు, మే 20 (పి. టి. ఐ)

రైల్వే సిబ్బంది సమ్మెపట ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రూపుతున్న మొండి వైఖరి దేశంలోని కార్మిక వర్గానికి, ప్రజాస్వామ్య శక్తులకు ఒక సవాలని పార్లమెంటు సభ్యుడు, రైల్వే ఉద్యోగుల సమన్వయ సంఘం సభ్యుడు శ్రీ ఎమ్ కల్యాణ సుందరం పేర్కొన్నారు.

ఈ వైఖరిని ఇకపై కొనసాగనీయరాదు రైల్వే సిబ్బందికి ప్రభుత్వానికి మధ్య గల సమస్యగా దీనిని ఇకపై ఎంతమాత్రమూ పరిగణించరాదు అన్నారాయన.

నిల్లిపురం వృద్ధాశ్రమాలు, తిరుచిరాపల్లి పాంతాలలోని రైల్వే కాలనీలలో పర్యటించి నగరానికి తిరిగి వచ్చిన శ్రీ కల్యాణ సుందరం నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో పర గిస్తూ రైల్వే కార్మికులు, వారి గృహిణులు ప్రధాని అనుసరిస్తున్న విధానాలపట్ల ఎంతో వ్యతిరేకత వెల్లడిస్తున్నారని అన్నారు.

రైల్వే సిబ్బందిపట సంప్రీతిభావాన్ని పదర్శించడానికై తమిళనాడు రాష్ట్ర మంతటా వివిధ కార్మిక సంఘాలు రేపు "అంతర్జాతీయ కార్మిక పతాకపు దినం" జరుపుకుంటాయని అన్నారు.

సమ్మె ప్రస్తుత పరిస్థితిపై శ్రీ కల్యాణ సుందరం మాటాడుతూ త్వరలో రైలు కాపుల్నవారు అనుభవం లేని కార్మికులు తిరిగి పనులలో చేరారనీ రైల్వేలను పతి శాంతంగా నడపగల కార్మికులు సమ్మె కాలపుగిస్తునే ఉన్నారనీ అన్నారు.

పంచాయత్ సమితి కార్యాలయము

ఆర్. సి నెం ఇఎన్/1265/74 తేదీ: 8-5-1974

టెండరు ప్రకటన

దిగువ తెల్పిన పనులకు వరంగల్ జిలాపరిషద్‌లో రిజిస్టరైన కంట్రాక్టరనుండి నిర్ణీత ఫారంలో సీలువేయబడిన టెండరు బాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు, పంచాయతీ సమితి, జనగామ్ వారి కార్యాలయమున 31-5-1974న తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు స్వీకరించబడును మరియు టెండరు అదేరోజున సాయంత్రం 4.00 గంటలకు హాజరయ్యే టెండరు లేదా వారి అధికారి ఏజంట్ సమక్షంలో బాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, జనగామ్‌లేదా వారి డిప్యూటీచే తెరువబడును అభిలాషగల టెండర్లకు వారాపూర్వకమైన దరఖాస్తు 28-5-74 మరియు 29-5-74 తేదీలలో కార్యాలయపు వేళల్లో ఇవ్వబడును దీనికి వెంట పతిపెట్టు టెండరు షెడ్యూళ్ళకు పనికెదురుగా తెల్పిన పెరకు సీల్ బాక్ తోనూ జనగామ్ పంచాయతీ సమితి లాకు చెల్లించాలి సీల్డ్‌బాక్స్‌తో సహా టెండరు షెడ్యూళ్ళ ఖరీదుకు చలాన్లతో బాటుగా దరఖాస్తు ఫారాలను ఈ కార్యాలయమునకు 28-5-1974న తేదీలోగా అందజేయవలెను.

847. డిపాజిట్ ఆన్ లోకల్ వర్క్స్
(i) పంచాయత్ బాడీ వర్క్స్
(ii) పంచాయత్ సమితి వర్క్స్
(i) జనరల్ వర్క్ జనగామ్

ఎట్టి పరిస్థితులలోనూ ఈ పెరకం రాయసు చేయబడదు.

టెండరు స్వీకరించుటకు నిర్ణయించబడిన తేదీ అరగంటలోగా సరిగా రోజులు టెండరు మరుసటి రోజున ముందుగానే నిర్ణయించబడిన సమయంలో స్వీకరింపబడును మరియు పెల్పిన విధంగా తెరువబడును

ఎట కాంట్రాక్టరు రూపకు డా ఎ టెండరూ లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకు, బాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పి ఎస్. జనగామ్‌కు హక్కుగలదు.

రేటన్నీ అక్షరాలలోనూ మరియు అంకెలలో రూపాయలు మరియు పైసలలో పేర్కొనాలి.

టెండరువెంట ఇనకమ్‌టాక్స్ మరియు సేల్స్‌టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్లు జతపర్చాలి

ప్రతి టెండరు షెడ్యూలువెంట పనికెదురుగా తెల్పిన ధరావతు పెరకానికి తలా నును జతపర్చవలెను ఈ ధరావతు పెరగాన్ని పే తెల్పిన హెడ్ అఫ్ ఎకౌంట్స్ ఖాతాకు లేదా బాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు, పి ఎస్. జనగామ్ పేరిట జాతీయపొదుపు సర్టిఫికెట్లగాను చెల్లించాలి

సేల్స్ టాక్స్‌ను దిగువ హెడ్ అఫ్ అకౌంట్స్‌కు చెల్లించాలి

'XII సేల్స్ టాక్స్ అండర్ సెడ్ సేల్స్ టాక్స్ - సేల్స్ అఫ్ కంటాక్టు ఫారం సోర్ టుది కం టాక్టగ'

చెక్కులు, బ్యాంకు డాఫ్టులు మరియు రొక్కం ఎట్టి పరిస్థితులలోనూ అంగీకరింపబడవు డిపాజిట్ పై ఎట్ల వడ్డీ ఇవ్వబడదు

క్రమ సం.	పని పేరు	టెండరు షెడ్యూళ్ళ ఖరీదు	సేల్స్ టాక్స్	2½% ధరావతు పైకం	పూర్తి చేయుటకు గడువు	టెండర్ తెరువు తేదీ
1	2	3	4	5	6	7
1.	వరంగల్ జిలా జనగామ్‌లో సమితి భవనమును నిర్మించుట	రు 10/-	0 80	750/-	31.8.74	32

బాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు
పి ఎస్. జనగామ్.

త్రీడీ ఫ్రంట్ స్క్రీన్

PHILIPS

క్రొత్త బహదూర్
దీనిపై మీరు వివిధ భారతిని
మరియు ఇతర మీడియమ్ వేవ్ స్టేషన్లను
మంచి మల్టి-బ్యాండ్ సెట్
కంటే కూడా ఎక్కువ స్ఫుటంగా
బిగ్గరగా వినగల్గుతారు.



రెండు కారణాలు—
1 దీని అన్నిటికంటే పెద్దవైన ఫ్లెట్టోనెట్టర్ ఏరియల్
2 పెద్ద శక్తివంతమైన స్పీకర్. మీ ఫిలిప్స్ విక్రేత వద్ద నేడే వినండి.
కేవలం 3 బ్యాటరీ సెల్స్‌తో పనిచేస్తుంది.
మీకు సర్వశ్రేష్ఠమైన దాని నందించటమే మా ఆశయం
ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

ఫిలిప్స్

CMPB-270-243 Th

కృష్ణా దర్గావద్ద జంతువులి నిరోధానికై జీవరక్షా సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్ మే 20

జీవ రక్షణ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పీతాంబర్ కృష్ణ ఒక ప్రకటనలో ఇలా అన్నారు

నల్లొండ జిల్లా హుజూర్‌నగర్ తాలూకా జానపాడు సెనుబ దర్గా వద్ద పశుబలి కార్యక్రమం వేల సంఖ్యలో మేకలను బలియిస్తున్నట్లు యాడిగా మాకు సమాచారం అందగానే జిల్లా అధికారులకు లేఖలు వ్రాసి చట్ట నిరోధమైన ఈ జంతు బలులను అరికట్టవలసిని అర్థిస్తాము. దీనిపై జిల్లా కలెక్టరుగారు ఎస్. పి. వై యిచ్చిన సూపరింటెండెంట్ తహశీల్దారుకు తగిన ఉత్తర్వులు యిచ్చియున్నారు అయినా ఇంకను బలులు యథావిధిగా కొనసాగుతున్నట్లు, జిల్లాలను కట్టడిచేయగా ఆయన పర్యటించిన కొన్నిగంటల పోలీసు ఉద్యోగులు తెట్టి దర్గా గై కొనగా ఉపేక్షిస్తున్నట్లు తెలిపింది.

పోలీసువారి నిర్లక్ష్యవైఖరి మూలంగా ప్రతి సంవత్సరం వేలాది మేకలు బలులు అరగబోతున్నవి. ఆంధ్ర ప్రదేశ్ జంతు పక్షులని వధ నిషేధ సవరణ చట్టం 1970 ప్రకారం జంతువులి చేసినా, చేయించినా, అందుపాల్గొనినా 500 రూపాయలు జుర్మానాతోగాని 3 నెలల శిక్షతోగాని లేక రెండింటితో గాని శిక్షింపదగిన నేరంగా నడుచు జానపాడు సెనుబ దర్గాకు వెళ్ళి వారి వరకు తమ వంట మేకలనుగాని మరేయితర పక్షాదులనుగాని తీసుకొని పోరాదని, యిందుమూలంగా హెచ్చరిస్తున్నాము

హుజూర్‌నగర్ పోలీసువారు యీ విషయంలో ఉదాసీన వైఖరి కన్పిస్తున్నదెప్పటికట్టవిరుద్ధంగా ప్రవర్తించు వారి, చట్టం ప్రకారం దండించవలసిని, లేనిపక్షమున కోర్టుధిక్కారంగా పరిగణింపవలసిని మరియు ఈ జంతు బలులను అరికట్టవలసిని అర్థిస్తాము. దీనిపై జిల్లా కలెక్టరుగారు ఎస్. పి. వై యిచ్చిన సూపరింటెండెంట్ తహశీల్దారుకు తగిన ఉత్తర్వులు యిచ్చియున్నారు అయినా ఇంకను బలులు యథావిధిగా కొనసాగుతున్నట్లు, జిల్లాలను కట్టడిచేయగా ఆయన పర్యటించిన కొన్నిగంటల పోలీసు ఉద్యోగులు తెట్టి దర్గా గై కొనగా ఉపేక్షిస్తున్నట్లు తెలిపింది.

తిరుగుబాటు వర్గం అధిష్ఠాన వర్గాన్ని ధిక్కరిస్తున్నట్టు బీహార్ ముఖ్యమంత్రి విమర్శ

పాట్నా, మే 20 (పి. టి. ఐ.)

"నేను స్వేచ్ఛకు తిలోదకాలనలేదన్నాను కాని అవలక్షణాలు పోయాను" అని బిల్లీ నుండి తిరిగివచ్చిన బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ వ్యాఖ్యానించారు.

నేను ప్రధాని, కాంగ్రెస్ పార్టీ దోహం చేయలేను కాంగ్రెస్ అధ్యక్షులు ప్రధాని నన్ను అధికారంలో కొనసాగమనినందుగా అడేశించారు. నేను కాంగ్రెస్ అధిష్ఠానవర్గం మీదనే తిరుగుబాటు చేయదలిచినట్లు నేను అపలేను" అని శ్రీ గఫూర్ అన్నారు

తాను రాజీనామా చేయక తప్పనిపరిస్థితి కల్పించడానికి కొందరు మంత్రులు రాజీనామా చేయాలని యోచిస్తున్నట్లు తెలిపి అని ప్రశ్నించగా, 'రాజీనామా లేస్తున్నట్లు నాకు ఇంతవరకు ఏ మంత్రి చెప్పలేదు' అని గఫూర్ సమాధానం చెప్పారు

వరో ప్రశ్నకు సమాధానం చెబుతూ శాసన సభ్యులందరూ తనకు సహకరించినట్లు తనకు సహకారమనిచ్చినట్లు మేకలను తన అభిప్రాయమని శ్రీ గఫూర్ అన్నారు.

అరబ్ గెరిల్లాస్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు

లిబనాన్, మే 20 (ఎఎపి):

మధ్యధరా సముద్ర తీరప్రాంతానికు దక్షిణాన ఇరవై కిలో మీటర్ల దూరంలో ఉన్న లిబనాన్ పాలస్తీనా కార్యక్షేత్రం పై ఇజ్రాయెల్ నౌకాదళం సన్నకాల్పులు జరిపడంవల్ల ఐదుగురు మరణించారు. 11 మంది గాయపడినారు.

పాలస్తీనా సెనికులు లెబనీస్ దళాలు ఇజ్రాయెల్ నౌకాదళంపై ఎదురు కాల్పులు జరిపాయి ఒక ఇజ్రాయెల్ నౌకా దెబ్బతిన్నట్టు తెలుస్తున్నది ఇజ్రాయెల్ నౌకా దెబ్బతిన్నట్టు తెలుస్తున్నది ఈ కాల్పులు 45 నిమిషాలు కొనసాగినవి. రాజధానిలో శివిరంలో 20 వేల మంది ఉన్నారు

ఇజ్రాయెల్ నౌకలు ఎనిమిది మంది పన్నెండు మైళ్ళ దూరం నుండి ఈ కాల్పులను కొనసాగించాయి

ఇజ్రాయెల్ ప్రకటన

టెల్‌అవీవ్:

లిబనాన్ కోస్తాలోగల అరబ్ గెరిల్లా స్థావరాలపై తమ సైకబోటు కాల్పులు జరిపినట్టు ఇజ్రాయెల్ ప్రకటించినది

గెరిల్లాలు ఉపయోగించుకొనే రవాణా స్థావరాలపై తమ నౌకాదళం కాల్పులు జరిపినదని సైకబోట్లు సురక్షితంగా తమ స్థావరాలకు వచ్చాయని ఆ ప్రకటనలో తెలిపారు.

మాంట్ పై గత బుధవారం అరబ్ గెరిల్లాలు దాడి జరిపినప్పుడు నుండి ఇజ్రాయెల్ ఈ దాడులను ప్రారంభించినది.

అక్రమ రవాణాచేస్తున్న చేతి గడియారాలు అధికారుల స్వాధీనం

బెంగళూరు మే 20 (పి. టి. ఐ.)

బొంబాయి నుండి బెంగళూరుకు అక్రమంగా చేతిగడియారాలను రవాణా చేస్తున్న ఒక ముఠాను మంగళ ఎక్సైజ్ అధికారుల పట్టుకున్నారు. లోపం గడియారాలు పెట్టెపై పండి బుడబలపరి కనిపించేటట్టు ప్యాకింగ్ చేసిన మూడు బుట్టల్ని ఒక కారు నుండి అధికారులు స్వాధీనం చేసుకున్నారు

1802 చేతిగడియారాలు అధికారుల స్వాధీనమైనవి వీటి విలువ రెండు లక్షల రూపాయల వరకు ఉంటుంది ఒక వ్యక్తిని ఈ సందర్భంలో అరెస్టు చేసారు

కేరళ ప్రభుత్వం రాజీనామా చెయ్యాలని ప్రతిపక్షాలు సూచన

కొచ్చిన్, మే 20 (పి టి ఐ)

కేరళ మిశ్రమ మంత్రివర్గం తక్షణం రాజీనామా చెయ్యాలని రాష్ట్రంలోని ఐదు ప్రతిపక్ష పార్టీలు మొన్నరాత్రి కోరాయి.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, కేరళ కాంగ్రెస్, సోషలిస్టుపార్టీ కేరళ సోషలిస్టు పార్టీ, కేరళ తొలిపార్టీతో కూడిన సంయుక్త కార్యాచరణ సమితి సమావేశం పైవిధంగా కోరినది.

ముస్లిమ్‌లీగ్‌లో తిరుగుబాటు వచ్చినికి కొందరు అరుగురు శాసనసభ్యులు అధికార పక్షమైన జక్కస్ మద్దతుకు ఎదుతు ఉపసంహరించడంతో, శాసనసభలో జక్కస్ సంయుక్త మెజారిటి కోల్పోయినదనీ అధికారంలో కొనసాగడం వల్ల ప్రయోజనం లేదనీ నేడు ఇక్కడ అన్నారు గందగోళం సృష్టించడానికి కూడా ఇది ఉపయోగపడవచ్చునని ఆయన అన్నారు.

'శాంతి కాపాడటానికి అణుశక్తి సాధన పరీక్ష దోహదం'

వారా, మే 20 పి టి ఐ

మన దేశం ఇటీవల అమలిన అణుశక్తి సాధన పరీక్ష, ఈ ప్రాంతాలలో శాంతి రక్షణకు ఉపయోగపడుతుందని సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబా భావే నేడు ఇక్కడ అన్నారు గందగోళం సృష్టించడానికి కూడా ఇది ఉపయోగపడవచ్చునని ఆయన అన్నారు.

అచ్చంపేట సమితిలో విద్యుత్ పథకాలు చేపట్టాలని అభ్యర్థన

అచ్చంపేట, మే 20

అచ్చంపేటసమితి అధ్యక్షుడు తి కె సాముదాయక విద్యుత్ సరఫరా పథకాన్ని చేపట్టాలని అధికారులను కోరుతూ ఇటీవల జరిగిన సమితి సర్వసభ్య సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

సమితిలో చేసుకుండిన తనాన్ని నిర్మూలించవలసిన అవసరం ఎంతో ఉన్నదని ఎటి అలస్యం చేయకుండా సాధ్యమైనంత త్వరలో ఈ పథకాన్ని చేపట్టాలని కోరారు.

నూతన మార్గ శాతం పన్నులను వసూలు చేసినందుకుగాను ఉప్పు మాతలగాను సర్పంచ్ శ్రీ కె అర్జునరెడ్డిని, తుమ్మనపేట సర్పంచ్ శ్రీ కె వెంకటరావును సమితి అభినందించినది.

తెలంగాణా ఉపాధ్యాయ సంఘం హైదరాబాదు జిల్లాశాఖ

హైదరాబాద్ మే 20

తెలంగాణా ఉపాధ్యాయ సంఘం హైదరాబాదు జిల్లాశాఖ ఎన్నికలు ఈ నెల 27వ తేదీన జరుగుతాయని ప్రధాన కార్యదర్శి పకటించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నెహ్రూజూలాజికల్ పార్క్

మీర్ ఆలం టాంక్, హైదరాబాదు.

టెండరు ప్రకటన

హైదరాబాదులో మీర్ ఆలం టాంక్ వద్దగల నెహ్రూ జూలాజికల్ పార్కుకు 25-5-74 తేదీనుండి 31-3-75వ తేదీ వరకు గడువుకు జూలోని జంతువులకు గొడ్డు మాంసము మరియు మటన్ వగైరాలను సరఫరా చేయుటకు 23-5-1974వ తేదీ మధ్యాహ్నం 2-00 గంటలవరకు టెండరు కోరబడుతున్నవి.

టెండర్లు అదే రోజున మధ్యాహ్నం 2.30 గంటలకు నెహ్రూజూలాజికల్ పార్క్ మీర్ ఆలం టాంక్, హైదరాబాదు వారి కార్యాలయంలో తెరువబడును. టెండర్లు తెరిచే సమయంలో టెండరుదార్లు లేదా వారి అమోదిత ప్రతినిధులు హాజరగుటకు అనుమతింపబడును.

ఇష్టమున్నట్టి టెండర్లు సరఫరా చేయవలసిన వస్తువుల వివరాలు, టెండరు ఫారాలు మరియు సంబంధించిన వరతులు మరియు నిబంధనలను ప్రతి ఫారమునకు రు. 1/- లను ఈ కార్యాలయంలో పని చేయు ఏ రోజైన చెల్లించి పొందవచ్చును టెండరు ఫారాలు 28-5-74వ తేదీ ఉదయం 11-00 గంటలవరకు అమ్మబడును. అభిలాషగల టెండరర్లు దరావతు ప్రైకం రు. 500/- లు మరియు రు 10/- లను (ఐటమువారీగా) 28-5-74వ తేదీ మధ్యాహ్నం 12-00 గంటలవరకు పనిచేయు పని రోజులలో డిపాజిట్ చేయవచ్చును.

1. జంతు మాంసం మరియు మటన్ —	దరావతు ప్రైకం రు. 500/-	
2 ట్యూబిఎక్స్ బారమ్ —	రు 10/-	
3 పేల్ బారమ్ —	రు 10/-	

ఎక్స్ అఫీషియో డైరెక్టర్

నెహ్రూ జూలాజికల్ పార్క్

DIPR & T: 169/74

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

(రామగుండం డివిజన్, గోదావరి జిల్లా)

సివిల్ ఇంజనీరింగ్ శాఖ

టెండరు ప్రకటన

నెం. ఆర్‌జిపి సిఇ/06/74 తేది 4-5-1974

గోదావరి జిల్లాకు దిగువ తెల్పిన ఫెర్టిలైజర్ ప్రాజెక్టు పనులకు పి పి డబ్ల్యు డి. స్టేట్ పి డబ్ల్యు డి. ఎం ఇ ఎస్. రైల్వేలలో సరైన తరగతిలోని కంట్రాక్టర్లు, మరియు భారత ప్రభుత్వ యాజమాన్యములనుండి సీలువేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి.

వరుస నెం.	పని పేరు	పని అంచనా విలువ రులు	టెండరు డాక్యుమెంటు ఖరీదు	దరావతు ప్రైకం డిపాజిట్	పూర్తి చేయుటకు గడువు
1.	ఎక్సిబిటోన్‌షిప్‌లో హాస్టల్ భవనము నిర్మించుట	5 27 లక్షలు	రు. 20/- మరియు సేల్స్‌టాక్స్	రు. 7 900/-	9 నెలలు

108 టెండర్లను నిర్ణీత ఫారంలో అందజేయాలి ఈ ఫారాలను పత్ దానికెదురుగా తెల్పిన ప్రైకంను ఇన్‌స్పెక్షన్ సూపరింటెండెంట్ సెంట్రల్ అప్రిన్. గోదావరి జిల్లా కార్యాలయములో రొక్కంగా 14.5.1974 నుండి 19.6.1974వ తేదివరకు పరిపాలన రోజులలో ఉదయం 9-30 నుండి 12.30 గంటలు మరియు 2-00 నుండి 4.30 గంటలవరకు మరియు శనివారాలలో ఉదయం 9-30 నుండి 12.30 గంటలవరకు తెల్పింది పొందవచ్చును టెండరు డాక్యుమెంట్లను 21.6.1974వ తేదీ మధ్యాహ్నం 15.00 గంటలవరకు స్వీకరింపబడును మరియు టెండరను అదే రోజున 15.30 గంటలకు పాల్గొన్న టెండరరు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. టెండరు డాక్యుమెంట్లు పోస్టు ద్వారా పంపబడవు మరియు మార్చబడవు

104 అభిలాషగల టెండరరు ఇచ్చిన పనులను చేయుటలో తమ సామర్థ్యమును ఋజువు పర్చే డాక్యుమెంటరీ సాక్ష్యాలు చూపించాలి. లేకపోతే టెండరు డాక్యుమెంట్లు వారికి ఇవ్వబడవు

కె పి. తివారి

కన్‌స్ట్రక్షన్ సూపరింటెండెంట్

మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు

(మెకానికల్ డివిజన్)

దారుసలాం హైదరాబాదు

టెండరు ప్రకటన

దిగువ తెల్పిన పనులకు ప్రముఖ కంపెనీలనుండి సీలువేయబడిన టెండరు స్పెషల్ అధికారు ఎం సి హెచ్, చిరునామాకు దిగువ సంతకం చేసినవారి కార్యాలయమునకు 31.5.74వ తేదీ మధ్యాహ్నం 3-00 గంటలోగా చేరునట్లు కోరబడుచున్నవి టెండర్లు అదేరోజున మధ్యాహ్నం 3-30 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మెకానికల్ వారి సమక్షంలో టెండరు లేదా వారి ప్రతినిధులసమక్షంలో తెరువబడును

అభిలాషగల టెండరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (మెకానికల్) ఎం సి హెచ్, వారికి వారిపూర్వకంగా టెండరు ఫారాలకై వారి టెండరు షెడ్యూళ్ళ ఖరీదును స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు సిటి బ్రాంచి పత్థర్ గట్టి లో హెడ్ ఆఫ్ ఎ III-8కు 27.5.1974వ తేదిలోగా చెల్లించి సరఫరు చలానునుచూపి పొందవచ్చును.

టెండర్లను స్వచ్ఛంగానూ మరియు తప్పులు లేకుండా వ్రాయాలి. తక్కువ టెండరును అంగీకరించుటకు స్పెషల్ అధికారు, ఎం సి హెచ్ వారులకారు టెండరు షెడ్యూలను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (మెకానికల్ డివిజన్), ఎం. సి హెచ్ వారి దాయింగ్ బ్రాంచినుండి 28-5-1974వ తేదిలోగా పొందవచ్చును. పేర్కొన్నట్టి దరావతు ప్రైకం డిపాజిట్ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, సిటి బ్రాంచి, పత్థర్‌గట్టి హైదరాబాదులో డిపాజిట్ చేయాలి పేర్కొన్నట్టి దరావతు ప్రైకం, చలానాలేకుండా వచ్చిన టెండర్లు అంగీకరింపబడవు

వరుస నెం.	పని పేరు	దరావతు ప్రైకం	పూర్తి చేయు గడువు	టెండరు షెడ్యూళ్ళ ఖరీదు
1.	లారీం బాడీం పెట్టాలంలో ప్రసుతంగల లీప్టివతు సాకారపు ప్రిజముపై పొదువుగా సెమిరర్క్యులర్ ప్రొఫైల్ మౌంటెడ్ షీట్లో ఎం ఎస్. షీట్లు మరియు ఇతర కావలసిన మెటీరియల్స్‌తో ఎసెంబ్లీ చేయుటకు.	రు 325/-	30 రోజులు	రు 5.15/-

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు

మెకానికల్ డివిజన్ ఎం సి. హెచ్

పోస్టుద్వారా హిందీ నేర్చుకోండి !

సంవత్సరానికి రూ 20-/లు నామినల్ ఫీజుపై భారత ప్రభుత్వంచే నిర్వహింపబడే హిందీ తరస్పాండెన్స్ కోర్సులో చేరండి !

ఈకోర్సులన్నీ హిందీ మాట్లాడని వారికి మరియు విదేశస్థులకు మాత్రమే!

ఇవ్వబడిన రెండుకోర్సులకు తరగతులు 1974జూలై 15తేదీనుండి ప్రారంభమగును

హిందీ ప్రవేశ — 2 సంవత్సరాల ప్రాథమిక కోర్సు (ప్రారంభకులకు)

హిందీ పరిచయ — 2 సంవత్సరాల అడ్వాన్స్ కోర్సు

నిర్ణీత ఫీజుతో దరఖాస్తు ఫారాలు అందజేయుటకు ఆఖరుతేది 1974 జూన్ 30

పాస్పోర్టు సైజు మరియు అడ్మిషన్ ఫారాలకు 25 పైసల స్టాంపులంటించిన స్వంత చిరునామా గల కవరును (24 సెం.మీ × 11 సెం. మీ పొందవత్సును.

అసిస్టెంట్ డైరెక్టర్ (సి సి)

సెంట్రల్ హిందీ డిరెక్టరేట్

తరస్పాండెన్స్ కోర్సెస్ డిపార్టుమెంట్

(మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ సోషల్ వెల్‌ఫేర్)

వెనుబాక్ VII ఆర్. కె పురం

న్యూఢిల్లీ 110022

ఫోన్ నెం; 72375. 79611/40

DAVP:511(10)/74

రు 6,08,000లు మీరే గెలుచుకొనండి.

60వ డ్రా

కర్నాటక రాష్ట్రం లాటరీ

బహుమతులు 5,721

ఒక బంపర్ బహుమతి రు 1,00,000లు.

మూడు మొదటి బహుమతులు రు 20,000లు.

మూడు రెండవ బహుమతులు రు 10,000లు.

ఇవికాక

బంపర్ బహుమతి, మొదటి 5 బహుమతులకు ముందు వెనుకనవుండే నంబర్లకు కన్సోలేషన్ బహుమతులు:

బంపర్: స్టీరియో సెట్

మొదటి బహుమతి: హెచ్.ఎం.టి. డే అండ్ నైట్ వాచ్ మరియు రేడియో

రెండవ బహుమతి: సుజాత లేక జనతా హెచ్.ఎం.టి. వాచ్, రేడియో.

మూడవ బహుమతి: రేడియో. బాల్లవ బహుమతి: రేడియో.

ఐదవ బహుమతి: పెన్ సెట్

ఒక టిక్కెట్టు వెల ఒక్క రూపాయి మాత్రమే.

డ్రా తేదీ: 26-5-1974.

పోల్ పెట్టింగ్ ఏజెంట్లు

మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్

బ్రాంచి విభాగం 'జాతీయకళ' 36, కస్తూరిబా రోడ్డు

బెంగళూరు 560002 ఫోన్: 26712

MCA-MSIL-7 TEL

ఆకాశవాణి

బుధవారం 22-5-1974

హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ 6.00 వందే మాతరం, 3.04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6.10 తత్వరంగిని 6.40 సూక్తిముక్తావళి 6.45 కార్యగోష్ఠి 6.55 పొంగ పనులు 7.02 కార్యక్రమ వివరణ 7-15 ఈపాట నేర్చుకుందాం 7.30 సంగీత సుధ 7.40 పాంతియ బాంబు 7.45 లలిత సంగీతం 8-20 పి. కుప్పస్వామి: వయొలిన్ 9.00 వార్తా పఠనం సూచన, ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ: 12-05 పి. కుప్పస్వామి: వయొలిన్ 12-20 హిందీ పాఠము 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 చిత్రసీమ 1.30 మహిళా సమాజం స్త్రీలకార్యక్రమం 1.55 వార్తా పఠనం సూచన 2-10 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా: 5.30 పుల్లేటికి రి సత్యనారాయణ 5.05 ప్రాంతీయ వార్తలు 5.15 ఉర్దూలో వార్తలు 5.25 ప్రాణిక పత్రికలు 5.30 బాలవిహార 5.50 వేద్యసమాచారం 5.55 మహిళా మండలి 7.15 ఇలా వార్తలు 7.45 వార్తాభాష్యం 8-00 పి కుప్పస్వామి వయొలిన్ 8.30 మీరుకోరినపాటలు 9-15 భారత భారతి 9.30 వారితో విశేషం పట్నం దలే 10.30 ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

ప్రసారము 1

ఉ: 5.30 సుప్రభాతరం, మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-40 ఈశ్వరమ్మ అల్లా తేరోజాం యువవాణి 7.05 కార్యక్రమాలు 7.05 హిందూస్థానీ సంగీతం 7.20 తరుణ తరంగిణి 7.30 చిత్రసీమ 7.50 కళాశాల విద్యార్థులకు 8.10 కర్ణాటక సంగీతం 8.25 ఫిల్మ్‌గానే 9.00 ఫిల్మ్‌గానే 9.30 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ: 1.45 బాడ్మింటన్ 2.00 బోటి జాన్: తుల్ 2.20 ఫిల్మ్‌గానే 2.30 ఎలాయత్ ఖాన్ సితార్ 3.05 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా: యువవాణి 6.30 హిందూస్థానీ సంగీతం 6.45 ఫిల్మ్‌గానే 7.10 ఉర్దూలో కథలు కార్యక్రమము 8.40 లతాంగ్ మోహన్‌రావ్ పెషేష 7.05 కార్యక్రమ వివరణ 7.05 పాశ్చాత్య సంగీతం 7-20 పి తరీమ 7.50 ఇతర రాష్ట్రాలవర్తమానాలు అనుకరణలు 8.02 కార్యక్రమావళి 9.02 కన్నడకార్యక్రమము 8-25 ప్రాదేశిక సంగీత 9.00 బోడేలాన్ తబా 9.30 వెరంగ్ ఉర్దూలో కార్యక్రమం, 10-30 ప్రసార సమాప్తి.

లైబ్రరీ సైన్సులో సర్టిఫికేట్ కోర్సు

జూన్ 5 నుండి నగరంలో తరగతుల నిర్వహణ

హైదరాబాదు, మే 20

సికిందరాబాదు, రెజిమెంటల్ బజారులోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో సదేనెల 5 నుండి నాలుగు మాసాలవరకు గంధాలయ శాస్త్రంలో సర్టిఫికేట్ కోర్సును నిర్వహిస్తున్నారు

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లైబ్రరీ సైన్సు, ఆంధ్ర ప్రదేశ్ పౌర గంధాలయ సంఘం వారు సంయుక్తంగా ఈ కోర్సును నిర్వహిస్తున్నారు. సాయంత్రం 5 నుండి 8 గంటలవరకు తరగతులు నిర్వహిస్తారు సదేనెల 3వ తేదీ నాటికు దరఖాస్తులు పంపుకోవచ్చు

రెజిమెంటల్ బజారులోని బాలికోన్నత పాఠశాల, సికింద్రాబాదులోని నెహ్రూ హైస్కూలు నుండి దరఖాస్తులు, వివరాలు పొందవచ్చు

బందరులో బ్లాక్ మార్కెట్ చేసిన వర్తకుని అరెస్టు

మచిలీపట్నం మే 20 (పి టి ఐ)

పదహారుమంది కిలోల బియ్యపు బస్తాలు 3 బోర్ దర 185 రూపాయలకు కొనాలని ఆమ్మినందుకు గాను మాటూరి సుబ్రహ్మణ్యం అనే స్థానిక వర్తకుని సివిల్ సరఫరాల విభాగం అధికారులు మొన్నరాత్రి అరెస్టు చేశారు

అతనిని తోడిది కర్రీనరుకు అని కూడా నిర్ణయించారు.

Printed by K. R Pattabhiram & A for the Proprietors of The Deccan Chronicle Press 36, Sarojini Devi Road Secunderabad Managing Editor and Publisher: K. R. Nandan (Acting) L.M.E.B Editor: Gora Sastry

జైస్వాల్ రాజీనామా ఆమోదించబోమని బహుగుణ స్పష్టీకరణ

లక్నో, మే 20 (పి టి ఐ)

ఆరోగ్య మంత్రి సాలిగ్రామ్ జైస్వాల్ రాజీనామాను ఆమోదించే ప్రసక్తి లేదని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి హెచ్. ఎన్. బహుగుణ తెలిపారు.

సాలిగ్రామ్ జైస్వాల్ ఆరోగ్యం కొంత బాగాలేని మాట నిజమని అంత మాత్రాన ఆయనను పదవినుండి తొలగించవలసిన అవసరం లేదనీ ఆయన పదవీ కాలాన్ని తగించవచ్చని త్వరలో ఆయన ఆరోగ్యం బాగుపడగలదని తాను ఆశిస్తున్నానని బహుగుణ పత్రికా విలేకరులకు వివరించారు.

తిరుపతి దేవస్థానానికి 4 లక్షల మిగులు బడ్జెట్

తిరుపతి, మే 20 (పి టి ఐ)

తిరుపతి దేవస్థానం ఉద్దేశించిన 1974-75 సంవత్సరానికై 4 లక్షల 69 వేల మిగులు బడ్జెట్‌ను ఈ నెల 15న జరిగిన సమావేశంలో ఆమోదించినది

ఈ సంవత్సరానికి అంచనా వేసిన ఆదాయం 84682780 రూపాయలు కర్చు 84113770 రూపాయలు దేవాలయం సత్రాల మరమ్మతులు సిబ్బందికి క్వార్టర్ నిర్మాణానికి ఈ బడ్జెట్‌లో ఒక కోటి 53 లక్షల 41 వేలు ప్రత్యేకించారు

కొత్తబస్సులు కొనుగోలుకు 34 లక్షలను ప్రత్యేకించారు. ఈ సంవత్సరం విద్యార్థులకు 4 లక్షల 86 వేలను కేటాయించారు వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి అరవలక్షలు తిరుపతికి మునిసిపాలిటీకి 5 లక్షల 25 వేలు ప్రత్యేకించారు.

నాగారం బ్లాకు కొత్త పంచాయతీల ఏర్పాటు: సర్పంచ్‌ల ఎన్నిక

సూర్యాపేట, మే 20

నాగారం బ్లాకులో పాత పంచాయతీలను విభజించి కొత్తపంచాయతీలను ఏర్పాటు చేశారు.

మామిళ్ళాల సర్పంచ్‌గా ఎం. రామయ్య ఎన్నికైనారు. మామిళ్ళపాడ సర్పంచ్‌గా శ్రీ ఎం. రామకృష్ణారెడ్డి, మక్కుదేవిపల్లి సర్పంచ్‌గా వి సర్వారెడ్డి ఏనుగుబండి సర్పంచ్‌గా వి నారాయణరెడ్డి ఎన్నికైనారు. అడివేముల సర్పంచ్‌గా వి గోపాలరెడ్డి, కొత్తపల్లి సర్పంచ్‌గా వి రామారావు మాచవరి సర్పంచ్‌గా వి. వీరయ్య ఎన్నికైనారు.